జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 12 సంచిక 223 విశాఖపట్నం | శుక్రవారం 30 ఏప్రిల్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

మాస్టర్ కీ TV (అంబేడ్కర్ TV) ఛానల్
కావలెను
Senior Anchor
Graphic Designer
Sub-Editor
Marketing Manager
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు
8886656884, 9948725373



## ఏపీలో కరోనా విజృంభణ

అమరావతి,ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో కరోనా విజృంభిస్తోంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 14,792 కరోనా కేసులు నమోదయ్యాయి. 24 గంటల్లో కరోనాతో 57 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 1,14,158 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి కోలుకుని 9,62,250 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఏపీలో మొత్తం 10,48,336 పాజిటివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు 7,928 మంది మృతి చెందారు.మరోవైపు ఏపీ సచివాలయంలో కరోనా కలకలం రేపుతోంది. కరోనాతో మరో ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. సాధారణ పరిపాలన శాఖలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నకిషోర్ కుమార్ నిన్న అర్ధరాత్రి మృతి చెందాడు. దీంతో అనేక మంది కరోనా బారిన పడుతుండటంతో భయాందోళనకు గురవుతున్న ఉద్యోగులు తమకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కి అవకాశం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

### మనసా.. వాచా.. కర్మణా..

# 'స్వచ్ఛ సంకల్పం' చేయాలి:జగన్

అమరావతి,ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేశారు. గ్రామాల్లో పారిశుధ్యంపై కార్యాచరణ (జగనన్న స్వచ్ఛ సంకల్పం)తో పాటు, వైఎస్సార్ జలకళ, గ్రామీణ తాగునీటి సరఫరా (జల్‌జీవన్ మిషన్–జేజేఎం), వీధుల్లో ఎల్‌ఈడీ లైటింగ్ (జగనన్న పల్లె వెలుగు), గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంపై సమీక్ష జరిపారు. సమీక్ష సమావేశంలో సీఎం జగన్ అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. 'పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ చాలా ముఖ్యం. క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్).. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ జయంతి రోజు జూలై 8న ప్రారంభం అవుతుంది' అని సీఎం జగన్ తెలిపారు. గ్రామాల్లో ఎక్కడా మురుగునీరు కనిపించకూడదని స్పష్టం చేశారు. సీవేజ్ పంపింగ్ ఎలా ఉంది? ఆ నీటిని ఎలా డిస్పోస్ చేయడం ఎలా అనేది చూడాలని అధికారులకు సూచించారు. మురుగునీటిని ట్రీట్‌వెంట్ ప్లాంట్‌లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీ, పంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు వాక్సినేషన్ మొదలు, యూనిఫామ్, గ్లౌజ్‌లు, మాస్క్‌లు, కోట్స్ అన్నీ అదనంగా




ఇవ్వాలని స్పష్టం చేశారు. 'మన ఊరును మనమే పరిశుభ్రంగా చేసుకుందాం' అనే నినాదంతో జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలుచేయాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ–వాహనాల నిర్వహణ భారం కాకుండా చూసుకోవాలని, గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలపైనే ఎక్కువ వ్యయం చేయాలని తెలిపారు. 'క్లీన్ ఆంధ్రప్రదేశ్'లో గ్రామాలు, పట్టణాల్లో పూర్తి పారిశుధ్యం కోసం మున్సిపల్ విభాగం కూడా పంచాయతీరాజ్‌తో కలిసి పని చేయాలని సూచించారు. మనసా వాచా కర్మణా ఈ కార్యక్రమాన్ని సొంతం చేసుకోవాలని చెప్పారు. మే 1వ తేదీ నుంచి వంద రోజుల పాటు గ్రామాల్లో పారిశుధ్యంపై కార్యాచరణ చేపడుతున్నట్లు సమావేశంలో అధికారులు వెల్లడించారు.

వైఎస్సార్ జలకళ: ఈ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల బోర్లు వేయాలని నిర్ణయం. చిన్న, మధ్య తరహా రైతులకు

(మిగతా 2లో..)

## ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..
## తిరుపతిలో వైఎస్సార్ సీపీదే హవా

అమరావతి,ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదలయ్యాయి. తన సిట్టింగ్ స్థానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ సొంతం చేసుకుంటుందని అన్ని సర్వేలు తేల్చి చెప్పాయి. ఆరా ఎగ్జిట్ పోల్ ఫలితాలు వైఎస్సార్ సీపీ 65.85%, తెలుగుదేశం పార్టీ 23.10%, బీజేపీ 7.34% ఓట్లు సాధిస్తాయని తెలిపింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలకు తుది ఫలితాలకు 2 నుంచి 3 శాతం వరకు తేడా ఉండొచ్చని వెల్లడించింది. ఆత్మసాక్షి ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకారం వైఎస్సార్ సీపీ




59.25%, టీడీపీ 31.25%, బీజేపీ 7.5% ఓట్లు సాధిస్తాయని స్పష్టం చేసింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి గురుమూర్తి తిరుపతి ఎంపీగా విజయం సాధించనున్నారని అన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, మే 2వ తేదీ ఆదివారం తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడనున్నాయి.

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు

- ఏపీలో 1,452 సెంటర్లు
- వివరాలు వెల్లడించిన విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలు, వాటి నిర్వహణ తదితర అంశాలను మంత్రి వివరించారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షల నిమిత్తం 1,452 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంతో పోల్చితే అదనంగా 41 సెంటర్లనే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. జిల్లాల వారీగా చూస్తే.. అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 146 సెంటర్లు, అత్యల్పంగా గుంటూరు జిల్లాలో 60 సెంటర్లను పరీక్షల కోసం సిద్ధం చేసినట్లు తెలిపారు. సగటున ప్రతి జిల్లాలో 80కిపైగా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సెంటర్ల వద్ద కొవిడ్ వ్యాప్తి నివారణ చర్యలు తీసుకుంటున్నామని.. ఈ మేరకు పనులను పర్యవేక్షించాల్సిందిగా జిల్లా కలెక్టర్లు, ఆర్ఐవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.



జాగ్రత్తగా పరీక్షలను నిర్వహిస్తాం

"విద్యార్థుల భవిష్యత్తు, భద్రత ప్రభుత్వం బాధ్యత. పరీక్షలను రద్దు చేయడం సులభమే కానీ విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుంది. వారి భవిష్యత్తు దృష్ట్యా సీఎం జగన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇంటర్ పరీక్షలను రద్దు చేయలేదు. అన్ని విధాలా ఆలోచించి నిర్ణయం తీసుకున్నాం.

(మిగతా 2లో..)

## 50 కోట్ల మంది రెడీ.. ఉన్న వ్యాక్సిన్లు ఎన్ని?



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:ఇండియా అతి పెద్ద కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియకు సిద్ధమవుతోంది. శనివారం (మే 1) నుంచి దేశంలోని 18 ఏళ్లు పైబడిన అందరూ వ్యాక్సిన్‌కు అర్హులే అని కేంద్రం ప్రకటించింది. ఈ లెక్కన సుమారు 50 నుంచి 60 కోట్ల మంది ఇండియన్స్ వ్యాక్సినేషన్‌కు అర్హత సాధించనట్లే. వీళ్లందరికీ వ్యాక్సిన్లు వేయగలిగితే.. ఇక కరోనా అడ్రెస్ కూడా ఉండదు. కానీ అసలు ఉన్న వ్యాక్సిన్లు ఎన్ని? 18 ఏళ్లు నిండిని వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా మొదలుపెట్టారు. ఇప్పటికే కోటి మందికి పైగా రిజిస్టర్ కూడా చేసుకున్నారు. కానీ వీరికి వ్యాక్సినేషన్ షెడ్యూల్ చేసుకునే అవకాశం మాత్రం కల్పించలేదు.అసలు కేంద్రం చెప్పినట్లు మే 1 నుంచి వీళ్లకు వ్యాక్సినేషన్ ప్రారంభమయ్యే అవకాశాలే కనిపించడం లేదు. తెలంగాణతోపాటు ఢిల్లీ, మహారాష్ట్రలాంటి రాష్ట్రాలు ఇప్పటికే ఆ విషయాన్ని ప్రకటించేశాయి. వ్యాక్సిన్ల కొరత కారణంగా మే 1న మూడో దశ వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభించే అవకాశాలు లేవని చెప్పేశాయి. ఉన్న వ్యాక్సిన్లను రెండో డోసు వాళ్ల కోసం పక్కన పెట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ చెప్పిన దాని ప్రకారమే.. ప్రస్తుతం రాష్ట్రాల దగ్గర అందుబాటులో ఉన్న డోసులు కేవలం కోటి మాత్రమే.ఇవి ఏ మూలకూ సరిపోవు. ఇప్పటి వరకూ 15 కోట్ల మందికి వ్యాక్సిన్ డోసులు వేశారు. అంటే దేశంలో కేవలం 11.5 శాతం మందికి మాత్రమే. అందులోనూ రెండు డోసులూ వేసుకున్న వాళ్లు కేవలం 2.5 కోట్లు మాత్రమే. రానున్న రోజుల్లో మరో

## ఇది అసాధారణ పరిస్థితి.. 40 దేశాలు సాయం చేస్తున్నాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుతం ఇండియాలో నెలకొన్నవి అసాధారణ పరిస్థితులని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఎవరు సాయం చేసినా స్వాగతిస్తున్నామని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్దన్ శ్రింగ్లా గురువారం చెప్పారు. ఇప్పటి వరకూ సుమారు 40 దేశాలు ఇండియాకు సాయం చేయడానికి ముందుకు వచ్చాయని ఆయన వెల్లడించారు. ఈ దేశాల్లో చాలా వరకు గతంలో తాము కష్టాల్లో ఉ



న్నప్పుడు ఇండియా సాయం అందుకున్నాయని, ఇప్పుడు దానికి రుణం తీర్చుకుంటున్నాయని హర్షవర్దన్ అన్నారు.ప్రస్తుతం దేశంలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం దేశంలో కొరత ఉన్న ఆక్సిజన్, మందులు వంటి వాటిని వివిధ దేశాల నుంచి తీసుకొస్తున్నాము. చాలా దేశాలు వాటికవే సాయం చేయడానికి ముందుకు వచ్చాయి అని ఆయన చెప్పారు. అంతేకాదు వచ్చే మూడు రోజుల్లో అమెరికా నుంచి మూడు ప్రత్యేక విమానాలు ఇండియాకు రానున్నాయని తెలిపారు. ఇక యూఏఈ నుంచి కార్గో విమానంలో వెంటిలేటర్లు, ఫావిపిరవిర్ మందులు వస్తున్నట్లు హర్షవర్దన్ చెప్పారు.

ఐర్లాండ్ నుంచి 700 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, ఫ్రాన్స్ నుంచి మరో విమానం వస్తున్నాయి.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# యాక్టివ్ పాలిటిక్స్ కు కళా దూరం



శ్రీకాకుళం, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:కళా వెంకటరావు టీడీపీ ఆవిర్భవించినప్పటి నుంచి రాజకీయాల్లో ఉన్న నేత? శ్రీకాకుళం జిల్లాలోని ఉణుకూరు కేంద్రంగా దశాబ్దాల పాటు ఓ వెలుగు వెలిగిన ఆయన రాజాం నియోజకవర్గానికి చెందిన వ్యక్తి. టీడీపీలో వరుస విజయాలు సాధించిన ఆయన పలు కీలక శాఖలకు మంత్రిగా కూడా ఉన్నారు. మధ్యలో ఓ సారి రాజ్యసభకు కూడా ఎంపికయ్యారు. అదే జిల్లాకు చెందిన దివంగత కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడుతో ఉన్న విబేధాల నేపథ్యంలో 2009లో ప్రజారాజ్యంలోకి వెళ్లిన కళా వెంకటరావు తిరిగి టీడీపీ గూటికి చేరుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఆ తర్వాత చంద్రబాబు మంత్రి పదవితో పాటు ఏకంగా ఏపీ టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అటు పార్టీ యువనేత లోకేష్‌తో ఉన్న సాన్నిహిత్యం నేపథ్యంలో కళా వెంకటరావు పార్టీ అధిష్టానం దగ్గర అధికారంలో ఉన్నన్ని రోజులు మంచి పరపతి సాధించుకున్నారు.అటు మంత్రి? ఇటు ఏపీ టీడీపీ అధ్యక్ష హోదాలో ఉన్న కళా వెంకటరావు తన సొంత నియోజకవర్గంలోనే ఘోర పరాజయం పాలయ్యారు. అప్పటి నుంచి అధిష్టానం దగ్గర కళా పరపతి తగ్గిపోతూ వస్తోంది. చంద్రబాబు ఆయన్ను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పించేయడంతో పాటు ఆయనకు జిల్లాలో రాజకీయ శత్రువుగా ఉన్న మాజీ మంత్రి అచ్చెన్నాయుడుకు ఈ పదవి ఇవ్వడం కళా వెంకటరావుకు ఏ మాత్రం మింగుడుపడడం లేదు. ఇక కళా అసంతృప్తి చెందకుండా ఉండేందుకే ఆయన తమ్ముడు కుమారుడు నాగార్జునకు విజయనగరం పార్లమెంటరీ పార్టీ జిల్లా పగ్గాలు ఇవ్వడంతో పాటు చీపురుపల్లి పార్టీ ఇన్‌చార్జ్ పదవి ఇచ్చారు.ఇటు కళా వెంకటరావు తనయుడు కిమిడి రామ్ మల్లిక్ నాయుడుకు రాష్ట్ర కార్యదర్శిగా స్థానం దక్కింది. ఈ రెండు పదవుల విషయంలో కళా లాబీయింగ్ పనిచేసిందని నిన్న మొన్నటి వరకు పలువురు అనుకున్నా ఇప్పుడు కళా వెంకటరావును అధిష్టానం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సమాచారం. ఆయన అసమ్మతి రాగం వినిపించినా కుటుంబానికి న్యాయం చేశామని చెప్పేందుకే ఈ రెండు పదవులు ఇచ్చి అధిష్టానం చాలా జాగ్రత్తలు తీసుకుందని అంటున్నారు. ఇప్పటికే కళా వెంకటరావుకు ఎచ్చెర్లలో లోకల్ సెగ ఎక్కువగా ఉంది. ఇప్పుడు ఆయన వారసుడి కన్నా చాలా మంది సీనియర్లు ఉన్నా ? వారిని కాదని వారసుడికి పదవి వ్వడంతో తీవ్రమైన అసమ్మతి రగులుతోంది. ఇటు కళా వెంకటరావు తమ్ముడు తనయుడు నాగార్జునకు ఏకంగా పార్లమెంటరీ పార్టీ పగ్గాలు ఇవ్వడం కూడా విజయనగరం జిల్లా నేతలకు నచ్చడం లేదు. అటు కళాకు వ్యతిరేకంగా విజయనగరం జిల్లా నేతలతో పాటు అచ్చెన్న కూడా ఒక్కటి అవుతోన్న పరిణామాలు స్థానికంగా కనిపిస్తున్నాయి. విచిత్రం ఏంటంటే కళా వెంకటరావును కాదని ఎచ్చెర్లలో స్థానిక నేతలు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. చివరకు కళా తమకు వ్యతిరేకంగా ఎవరైనా పనిచేస్తే వారి అంతు చూస్తానని.. వచ్చే ఎన్నికల్లో తనకే సీటు వస్తుందని చెపుతున్నా కూడా ఎవ్వరూ లెక్కచేయడం లేదు.ఇక మరోవైపు కళా వెంకటరావు మరో సోదరుడు రామకృష్ణ నాయుడు బీజేపీలోకి వెళ్లే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఆయన ఈ విషయాన్ని ఓపెన్‌గా చెప్పేయడంతో కళాకు మరో షాక్ అని చెప్పక తప్పదు. వచ్చే ఎన్నికల నాటికి ఎచ్చెర్ల నుంచి కళా వెంకటరావును పూర్తిగా తప్పించే ప్రయత్నాలు అయితే గట్టిగానే జరుగుతున్నాయి. ఇస్తే గిస్తే ఆ ఫ్యామిలీకి అది కూడా చీపురుపల్లి సీటు తప్పా మరో సీటు ఇచ్చే ప్రసక్తే లేదని పార్టీ వర్గాల్లోనే స్థానికంగా చర్చ నడుస్తోంది. ఇటీవల చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ కనీసం జిల్లా పార్టీ వ్యవహారాల విషయంలో కూడా కళా వెంకటరావుతో చర్చించడం లేదని అంటున్నారు. ఏదేమైనా టీడీపీలో నాలుగు దశాబ్దాల కళాత్మక ఇన్నింగ్స్ ముగిసినట్టే సిగ్నల్స్ వస్తున్నాయి.

## మనసా.. వాచా.. కర్మణా..

# ‘స్వచ్ఛ సంకల్పం’ చేయాలి:జగన్

**(మొదటి పేజీ తరువాయి)**

1.5 లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని, దీంతో 3 లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా. 5 లక్షల ఎకరాలను సాగునీరు అందుతుందని లెక్క. బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా, ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలి. దీనికి ఎస్‌ఓపీ ఖరారు చేయండి. ఇచ్చిన తేదీన కచ్చితంగా బోరు వేయాలి. ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మిస్ కాకూడదు. తేదీ ఇస్తున్నామంటే, కేవలం బోరు వేయడం మాత్రమే కాదు. నీరు పడిన తర్వాత కచ్చితంగా నెల రోజుల లోపు, విద్యుత్ కనెక్షన్ ఇచ్చి, పంప్‌సెట్ బిగించాలి. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవరైనా పంప్‌సెట్‌లు కోరితే వారికి కూడా ఇవ్వండి. ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలి.

గ్రామీణ తాగునీటి సరఫరా (జల్‌జీవన్ మిషన్– జేజేఎం): జగనన్న కాలనీల్లో కూడా ఈ కార్యక్రమం అమలు చేయాలి. నీటి వనరు, సరఫరా రెండూ ముఖ్యమే. జగనన్న కాలనీల్లో జల్‌జీవన్ మిషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. వేసవిలో నీటి వినియోగంపై ముందే పక్కాగా ప్రణాళిక సిద్ధం చేయాలి. ప్రతి గ్రామంలో ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ఆ మేరకు ఏటా ఎప్పుడెప్పుడు, ఏయే ట్యాంకుల్ క్లీన్ చేయాలన్న దానిపై ఒక ప్రొటోకాల్ రూపొందించుకోండి. ఏటా వేసనికి ముందే అన్నీ పక్కాగా ప్లాన్ చేయాలి.

ఏలూరు వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

వీధుల్లో ఎల్‌ఈడీ లైటింగ్ (జగనన్న పల్లె వెలుగు): వీధి దీపాలు ఎల్‌ఈడీ వాడకంతో యేటా దాదాపు రూ.160 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది. దాదాపు 4 లక్షల దీపాలు కావాలి. ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేయండి.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు: ఏపీ రూరల్ రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టు (ఏపీఆర్‌ఆర్‌పీ)– ఈఏపీ 30 ఏళ్లుగా 30 వేల కి.మీ. బీటీ రోడ్లు మాత్రమే ఉండగా, మనం అధికారంలోకి వచ్చాక 10 వేల కి.మీ రహదారుల నిర్మాణం జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు.

ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ గిరిజాశంకర్, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్, మున్సిపల్ శాఖ స్పెషల్ శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఫ్యూచర్ ఏంటీ..?

కోల్ కత్తా, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ లో సీపీఎం పరిస్థితి చూసిన తరవాత ఎవరికైనా పూలమ్మిన చోట కట్టెలమ్మడమన్న ? పాత తెలుగు సామెత గుర్తుకు రాక మానదు. మూడు దశాబ్దాలకు పైగా రాష్ట్ర రాజకీయాలను కనుసైగలతో శాసించిన ఈ వామపక్ష పార్టీ ఇప్పుడు దయనీయస్థితిలో ఉంది. పదేళ్లకుపైగా పాతుకుపోయిన ముఖ్యమంత్రి మమత బెనర్జీని గట్టిగా ఢీకొనలేక, మరోపక్క దూసుకువస్తున్న భారతీయ జనతా పార్టీని నిలువరించలేక బేల చూపులు చూస్తోంది. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోరాడుతున్న సీపీఎం మనుగడ కోసం పరితపిస్తోంది. అధికారాన్ని సాధించడం అసాధ్యమని తెలిసినప్పటికీ కనీసం గౌరవప్రదమైన స్థానాలు తెచ్చుకునేందుకు పోరాడుతోంది. ఇందులో భాగంగా తమకు కంచుకోటలైన కొన్ని స్థానాలను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతోంది.ఇలాంటి సీట్లలో జాదవ్ పూర్ ఒకటి. రాజకీయ వర్గాల్లో జాదవ్ పూర్ గురించి తెలియని వారుండరు. సీపీఎం దిగ్గజం సోమనాథ్ ఛటర్జీని 1984లో ఈ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసిన మమతా బెనర్జీ ఓడించారు. అప్పట్లో ఈ గెలుపు జాతీయ రాజకీయాల్లో సంచలనం కలిగించింది. ప్రస్తుతం ఈ జాదవపూర్ అసెంబ్లీ సీటును కాపాడుకునేందుకు సీపీఎం సర్వశక్తులూ ఒడ్డింది. 1967 నుంచి ఈ సీటు సీపీఎంకు కంచుకోటగా నిలుస్తూ వచ్చింది. 1987 నుంచి పార్టీ అగ్రనేత, ముఖ్యమంత్రిగా పనిచేసిన బుద్ధదేవ్ భట్టాచార్య ఇక్కడ అయిదుసార్లు విజయ దుందుభి మోగించారు. 2011లో మాత్రం టీఎంసీ అభ్యర్థి మనీష్ గుప్తా చేతిలో 16వేలకుపైగా ఓట్ల తేడాతో ఆయన ఓడిపోయారు. 2016లో ఈ సీటు మళ్లీ సీపీఎం వశమైంది. అప్పట్లో కోల్ కత్తా నగర పరిధిలో సీపీఎంకు దక్కిన ఏకైక సీటు జాదవ్ పూరే. అందుకే దీనిని ‘కోల్ కతా లెనిన్ గ్రాడ్’ గా పార్టీ వర్గాలు చెప్పుకుంటాయి. 2019 లోక్ సభ ఎన్నికల్లో ఈ అసెంబ్లీ స్థానం పరిధిలో టీఎంసీ అభ్యర్థికి 12వేలకు పైగా ఓట్ల ఆధిక్యం లభించింది. ఈ పరిణామం సీపీఎంకు మింగుడు



పడలేదు.పూర్తిగా నగర ప్రాంతంలో విస్తరించిన జాదవ్ పూర్ లో 2,99,710 మంది ఓటర్లున్నారు. వారిలో మహిళలు 1,54,785 కాగా, పురుషులు 1,44,921 మంది. సీపీఎం తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే సుజన్ చక్రవర్తి బరిలోకి దిగారు. టీఎంసీ తరఫున పోటీచేసిన దేవవ్రత మజుందార్ గతంలో రెండు దశాబ్దాల పాటు పురపాలక కౌన్సిలర్ గా పనిచేశారు. సీపీఎం నుంచి వలస వచ్చిన రింకూ నస్కర్ ను కాషాయపార్టీ పోటీలోకి దింపింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, గ్యాస్, పెట్రో ధరలు, పౌరసత్వ సవరణ చట్టం వంటి అంశాలను సీపీఎం, టీఎంసీ ప్రస్తావించాయి. వామపక్షాల పాలనలో బెంగాల్ వెనకబాటు, టీఎంసీ పాలనలో అవినీతి తదితర అంశాల గురించి కమలం పార్టీ అదేపనిగా ప్రచారం చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గ పరిధిలో మా పార్టీకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. అందువల్ల ఈ సారి విజయం తమదేనని కమలం పార్టీ అభ్యర్థి ధీమా వ్యక్తం చేస్తున్నారు. దేశ విభజన సమయంలో తూర్పు బెంగాల్, పశ్చిమ పాకిస్థాన్ నుంచి వచ్చిస్థిరపడిన వారి వారసులు అధికసంఖ్యలో జాదవ్ పూర్ లో ఉన్నారు. వారికి భారతీయ పౌరసత్వం ఇచ్చేందుకు పార్టీ సుముఖంగా ఉన్నందున గెలుపుపై పార్టీ వర్గాలు ఆశలు పెట్టుకున్నాయి. భాజపా నాటకాలను ప్రజలు నమ్మరని, విజయం తమదేనని సీపీఎం, టీఎంసీ చెబుతున్నాయి. ఎవరి ధీమా నిజమవుతుందో తెలియాలంటే మే 2వరకు ఆగక తప్పదు.

## మాచర్లలో మినీ కోవిడ్ హాస్పిటల్ ట్రూ నాట్ టెస్ట్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయం:బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ సామ్రాట్



మాచర్ల , ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:మాచర్లలో మినీ కోవిడ్ హాస్పటల్.ట్రూ నాట్ టెస్ట్ సెంటర్ ను ఏర్పాటు చేసి నట్లు మాచర్ల బిజెపి అసెంబ్లీ కరోనా వ్యాక్సిన్ డ్రైవ్ ఇన్ చార్జ్ సామ్రాట్ తెలిపారు. గురువారం విలేకరులతో సామ్రాట్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇరవై ఐదు పడకలమినీ కోవిడ్ హాస్పటల్ ను టూ నాట్ టెస్ట్ సెంటర్ స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందించటం సంతోషంగా ఉందని అన్నారు.ఈ రెండూ సదుపాయాలు రావటానికి కృషిచేసినస్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . జిల్లా కలెక్టర్ , జిల్లావైద్య ఉన్నత అధికారులకుధన్యవాదాలు తెలిపారు.మాచర్ల పట్టణంలోని స్థానిక వైద్యశాలలో కోవిడ్ హాస్పటల్ రావటానికి మరియు టూ నాట్ టెస్ట్ సెంటర్ రావటానికి ఎనలేని కృషి చేసిన మాచర్లప్రభుత్వ వైద్యశాలసూపర్నెంట్ రంగారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే స్థానిక తాసిల్దార్ సురేష్ బాబు కి మాచర్ల మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

## 50 కోట్ల మంది రెడీ.. ఉన్న వ్యాక్సిన్లు ఎన్ని?

**(మొదటి పేజీ తరువాయి)**

8 కోట్ల వ్యాక్సిన్లను రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెబుతున్నారు.ప్రస్తుతం సీరం నెలకు 6–7 కోట్లు, భారత్ బయోటెక్ కోటి వ్యాక్సిన్ డోసులు తయారు చేస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా.. ఆ 50 నుంచి 60 కోట్ల మందికి రెండు డోసుల వ్యాక్సిన్లు వేయాలంటే ఎన్ని నెలలు పడుతుంది? వ్యాక్సిన్ల కొరత నేపథ్యంలో కేంద్రం మరోసారి తమ వ్యాక్సినేషన్ వ్యూహాన్ని మార్చాల్సిన అవసరం ఉన్నదని కొందరు నిపుణులు సూచిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన అందరికీ ఒకేసారి కాకుండా మరికొన్నాళ్ల పాటు దేశంలోని కొవిడ్ హాట్‌స్పాట్‌లలోని ప్రజలకు ప్రాధాన్యతా క్రమంలో వ్యాక్సిన్లు ఇవ్వాలన్న సూచనలు వినిపిస్తున్నాయి.

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి)**

విద్యార్థులు, పరీక్షలను అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అసత్య ఆరోపణలు చేస్తూ తల్లిదండ్రులు, విద్యార్థుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఆరోపణలు మానుకోవాలని విపక్షాలను కోరుతున్నా. పరీక్షలు నిర్వహించకుండా కేవలం పాస్ సర్టిఫికెట్లు ఇస్తే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుంది. పరీక్షలు నిర్వహించడం వల్ల వారి ఆత్మ స్థైర్యం పెరుగుతుంది. తల్లిదండ్రులు ఎవరూ ఆందోళనకు గురికావొద్దు. చాలా జాగ్రత్తగా పరీక్షలను నిర్వహిస్తాం.

ప్రతి కేంద్రంలో ఐసోలేషన్ గది

వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ఉంటాయి. మే 5 నుంచి 19 వరకు 98 శాతం పరీక్షలు పూర్తి అవుతాయి. మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు రోజు విడిచి రోజు పరీక్షలు జరుగుతాయి. పరీక్షల మెటీరియల్‌ను సంబంధిత కేంద్రాలకు ఇప్పటికే పంపించాం. ప్రశ్నాపత్రాలను సంబంధిత పోలీసు స్టేషన్లకు పంపుతున్నాం. జిల్లాకు ఒకరు చొప్పున 13 మంది కొవిడ్ స్పెషల్ అధికారులను నియమించాం. కేంద్రాల వద్ద స్క్వాడ్లు, మొబైల్ మెడికల్ వ్యాన్లు, థర్మల్ స్కానర్లు, మాస్కులు అందిస్తాం. ప్రతిరోజూ పరీక్షా కేంద్రాలను శానిటైజ్ చేయాలని ఆదేశాలిచ్చాం. కరోనా లక్షణాలున్న విద్యార్థుల కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. పరీక్షా కేంద్రాల వద్ద ఉండే సిబ్బందికి పీపీఈ కిట్లు అందిస్తాం” అని మంత్రి వివరించారు.

# ఇది అసాధారణ పరిస్థితి.. 40 దేశాలు సాయం చేస్తున్నాయి

**(మొదటి పేజీ తరువాయి)**

మొత్తం ఇలా 40 దేశాలు.. అందులో అభివృద్ధి చెందినవే కావు. మన పొరుగు దేశాలైన మారిషస్, బంగ్లాదేశ్, భూటాన్ కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చాయి.

రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ కొరత గురించి స్పందిస్తూ.. సాధారణంగా ఇండియాలో రోజుకు 67 వేల ఇంజక్షన్లు తయారవుతాయని, కానీ ప్రస్తుతం 2, 3 లక్షలు అవసరమవుతున్నాయని చెప్పారు. దీంతో రోజుకు 4 లక్షల ఇంజక్షన్లను తయారు చేస్తున్నట్లు తెలిపారు.

యూకే నుంచి 3 ఆక్సిజన్ జనరేషన్ యూనిట్లు

ఇక యునైటెడ్ కింగ్‌డమ్ దేశానికి మూడు ఆక్సిజన్ జనరేషన్ యూనిట్లను పంపిస్తోంది. ఉత్తర ఐర్లాండ్‌లో అధికంగా ఉన్న వీటిని ఇండియాకు పంపిస్తుండటం విశేషం. ఈ ఒక్కో యూనిట్ నిమిషానికి 500 లీటర్ల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయగలదు. అంటే 50 మంది పేషెంట్లు ఒకేసారి ఉపయోగించవచ్చు. ప్రస్తుతం ఇండియాలో ఏర్పడిన ఆక్సిజన్ కొరతను ఇవి తీర్చగలవు.

ఈ మినీ ఫ్యాక్టరీలో ఒక్కొక్కటి షిప్పింగ్ కంటైనర్ల సైజులో ఉంటాయి. ఇండియాలో పరిస్థితులు తమను కలచివేస్తున్నాయని యూకే ఆరోగ్య మంత్రి మ్యాట్ హాంకాక్ అన్నారు. యూకే నుంచి ఈ ఆక్సిజన్ జనరేషన్ యూనిట్లే కాకుండా మరో 495 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, 200 వెంటిలేటర్లు కూడా వస్తున్నాయి.

# శ్రమజీవుల అసలైన పండగ మే డే

బెల్లంకొండ: (ప్రజా పాలన) ప్రపంచవ్యాప్తంగా శ్రామిక ప్రజల సంఘీంభావ చిహ్నంగా వారి సుఖమయ జీవనాన్ని ఆకాంక్షిస్తూ మే దినోత్సవం జరుపుకుంటారు పారిశ్రామిక విప్లవంతో అమెరికా యూరవ్ దేశాలలో భారీ పరిశ్రమలు అవతరించాయి వేల సంఖ్యలో కార్మికులు అవసరం తలెత్తింది దీనితో ఉత్పత్తి రంగంలో పెట్టుబడిదారీ వర్గం కార్మికవర్గం అన్ని వర్గాల ఏర్పడ్డాయి పెట్టుబడిదారులు కార్మికులను విచక్షణ రహితంగా దోచుకోవడం ప్రారంభించారు మహిళలు పిల్లలు అని తేడా లేకుండా ఫ్యాక్టరీలలో గనులలో గుడ్డు జాగిరి చేయించే వారు కనీసం తిండి బట్ట వసతులు కూడా కల్పించేవారు కాదు కార్మికులకు రోజుకు 16 గంటల నుంచి 20 గంటల వరకు పని చేపించుకొని వారు అయినా అతి తక్కువ వేతనాలు చెల్లించి వారు ఫ్యాక్టరీలలో కనీసం వెలుతురు సక్రమంగా ఉండేలా చేసే వారే కాదు దానితో కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన వారు ఈ దారుణ చర్యల నేపథ్యంలో మొదట్లో బ్రిటన్లో కార్మికులలో తిరుగుబాటు ధోరణి ప్రారంభమైంది యంత్రాలు చేశారు యజమానులు ప్రభుత్వాలు ఆశ్రయించేవారు యజమానుల ఆస్తుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది యంత్రాలు ధ్వంసం చేసి వారికి మరణశిక్ష విధిస్తూ చట్టం చేసింది

**త్యాగాల పుట్ట మే డే**

1886 మీ 1 న చికాగోలో ఎనిమిది గంటల పని దినం కోసం బ్రహ్మాండమైన సమ్మె జరిగింది మూడు లక్షల 50 వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు కార్మికుల ఐక్యత చూసి ప్రభుత్వం బెంబేలెత్తిన సమ్మెలో పాల్గొన్న కార్మికులపై మే 3న కాల్పులు జరిపింది కార్మికుల హత్య లకు నిరసన తెలిపేందుకు మే 4న హే మార్కెట్ అనే ప్రాంతంలో కార్మికులు సభ జరిపారు సభపై మళ్ళీ దోపిడి దోపిడి మొక్కలు ప్రభుత్వం కలిసి దాడి జరిగాయి హే మార్కెట్ ప్రాంతంన్నీ రక్త పంకిలం చేసింది అనేక మంది కార్మికులను కార్మికులు నాయకులను ఉరికొయ్యల కు తీసింది వారిలో లో ఫారెన్ ఫిషర్ ముఖ్యులు ఉరికంబం ఎక్కి ఏముందో మమ్మల్ని ఉరితీస్తే మంటలు ఆగిపోయాయని ప్రేమించకండి అదిగో అక్కడ ఇక్కడ మీ వెనుక ముందు అన్నిచోట్ల అనువనువున చెరువు చెలరేగుతాయి వాటిని ఆర్పడం మీ తరం కాదు అని స్పష్టం చేశాడు అమెరికాలో చికాగో నగరంలో మే 1వ తేదీన ప్రారంభమైన ఈ ఉద్యమం న్యూయార్క్ బాల్టిమోర్ వాషింగ్టన్ పిట్స్బర్గ్ డెట్రా ఎడ్డ్ వంటి పెద్ద నగరాలకు వ్యాపించింది అన్నిచోట్ల సమ్మెలు జరిగాయి కార్మికులు తమ హక్కుల సాధనకోసం వీరోచితంగా పోరాడారు ఆ తర్వాత మూడేళ్లకు 1889లో సోషలిస్టు అంతర్జాతీయ మహాసభ మే 1వ తేదీన కార్మిక దినోత్సవం గా ప్రకటించింది ఆ రోజున అన్ని దేశాల కార్మికులు ఏకకాలంలో తమ కోర్కెలను ప్రకటించాలని ఆదేశించింది ఆ తీర్మానాన్ని అనుసరించి 1890 మే ఒకటో తేదీ తొలిసారిగా అనేక ఐరోపా దేశాలలో మే దినోత్సవం జరుపుకోవడం జరిగింది కార్మికవర్గం నిర్వహించిన ఆ మహా ఉద్యమాల ఫలితంగా కార్మికులు తమ హక్కులు సాధించుకున్నారు నేడు మనదేశంలో కార్మికుల జీవితాలను నిలిచిన మతతత్వం నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా బహుళజాతి సంస్థల నుంచి మన దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని రక్షించేందుకు పోరాటానికి కార్మికులు సంసిద్ధం కావాల్సిందిగా కోరుకుందాం

**పని గంటలకే పోరాటం**

ఫిలడెల్ఫియాలో మెకానిక్స్ యూనియన్ 10:00 పనితనం కోసం 1927లో పోరాటం ప్రారంభించింది క్రమక్రమంగా పోరాట రూపం దాల్చడంతో అమెరికా ప్రభుత్వం 1937లో 10 గంటల పని దినం చట్టబద్ధం చేసింది ఆ తర్వాత యూరోప్ లో కార్మికులు జరిపిన పోరాటాల ఫలితంగా అనేక దేశాల్లో పది గంటల పని దినాలు అంగీకరిస్తూ చట్టాలు చేశాయి 1981లో చికాగో నగరంలో వివిధ కార్మిక సంఘాలు కలిసి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ పేరిట ఒక సమాఖ్య కొత్తగా ఏర్పాటు చేసుకున్నాయి ఆ సమైక్య 1884 అక్టోబరు ఏడున ఎనిమిది గంటల పని దినం చారిత్రాత్మకమైన తీర్మానం చేసింది ఈ హక్కు సాధన కోసం 1886 మే మొదటి దేశమంతటా కార్మిక వర్గం సమ్మె పోరాటాలు జరపాలని నిర్ణయించింది 1885- 86 లో మే డే సన్నద్ధతకు జరిగిన సమ్మె పోరాటంలో లక్షలాది మంది కార్మికులు పాల్గొన్నారు 1866లో జెనీవాలో జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మహాసభ కూడా రోజుకు ఎనిమిది గంటల పని చట్టబద్ధం చేయాలని కోరుతూ తీర్మానించింది

**కార్మిక సంఘాల నిర్మాణం**

తమను అమానుషంగా అన్నకు దూకుతున్న పెట్టుబడిదారుల పై పోరాడేందుకు తమ హక్కుల సాధన కోసం కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభమైంది 1764 1,800 సంవత్సరాల మధ్య బ్రిటన్ లో ను ఆ తర్వాత యూరప్ లోనూ ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగింది అమెరికాలో ఫిలడెల్ఫియా నగరంలో వర్గ చైతన్యం గల కార్మికులు 1806లో మెకానిక్స్ యూనియన్ పేరిట తొలి కార్మిక సంఘాన్ని



స్థాపించి కార్మిక సంఘాల పోరాటం ప్రారంభించడంతో పెట్టుబడిదారీ వర్గాలు భయపడిపోయే కార్మిక సంఘాల సభ్యులకు జైల్లో బంధించారు హింసించారు నిరంకుశంగా యూనియన్ నిషేధించారు సమ్మె చేసే హక్కు పికెటింగ్ హక్కు లేకుండా చేశారు అయినా ఉద్యమం ఆగలేదు కార్మికులు వెనుకంజ వేయలేదు పోరాటం మరింత ఊపందుకుంది పనిగంటలు తగ్గించాలని న్యాయమైన వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ల గుర్తింపు తదితరాల కోసం వర్గ చైతన్యంతో కార్మికవర్గం విజృంభిం చింది ఆ పోరాటాల జ్వాలలు బ్రిటన్ ఫ్రాన్స్ జర్మనీ దేశాలకు అమెరికా లోని మిగతా ప్రాంతానికి వ్యాపించాయి దోపిడి మొకలను చుట్టుముట్టాయి ఇంగ్లాండ్ లోని 1818లో ఇంగ్లాండ్ లోనే స్టాక్ ఫోట్ పట్టణంలో గల బట్టల ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు సమ్మె ప్రారంభించారు అది ప్రపంచ కార్మిక వర్గ చరిత్రలో తొలి సమ్మె పోరాటంగా పరిగణించబడింది ఫ్రాన్స్ లో సిల్క్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన లయన్స్ పట్టణంలో 1831 1834లో కార్మికులు తిరుగుబాటు జరిపారు 1848లో ప్యారిస్లో కూడా సమ్మె పోరాటాలు జరిగాయి అదే కాలంలో జర్మనీ ఆస్ట్రేలియా లోనూ కార్మిక తిరుగుబాటులు లేచాయి చివరికి కార్మిక వర్గాలు విజయం సాధించాయి

**భారత్ మే తొలి మే డే**

మద్రాసు నగరంలో 1923 లో జరుపుకున్నారు ఈ క్యాతి తొలి మే డే ప్రదర్శన నిర్వహించడానికి వ్యక్తిగతంగా చొరవ తీసుకున్నా కామ్రేడ్ సింగర వేలు చిట్టి ఆర్ కు దక్కుతుంది లేబర్ అండ్ కిసాన్ పార్టీ ఏర్పాటును ఈ సభలో ప్రకటించారు మే డే వేడుకలు వార్తలు మద్రాసు నుండి విలువ ది హిందు పత్రిక ప్రచురించింది మే డే ప్రాముఖ్యత సింగర వేలు చెత్త యార్ వివరిస్తూ మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు పవిత్రమైన రోజున చెప్పారు

## నియోజకవర్గంలో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు

నందిగామఏప్రిల్29ప్రజాపాలన:నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న కోవిడ్ కేర్ సెంటర్ ను ఎమ్మెల్యే డా"మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు.4 మండలాల వైద్య-ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారుముం దుగా నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్న భవనాలను ,ఆసుపత్రి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ ని యోజకవర్గంలో ప్రభుత్వ కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ,ఈ కోవిడ్ కేర్ సెంటర్ లో 20 ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు ,అదేవి ధంగా నియోజకవర్గంలో కరోనా మహమ్మారి విపరీ తంగా విజృంభిస్తున్న తరుణంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటు లో ఉండాలని ,వ్యాక్సినేషన్ మరియు కోవిడ్ కేర్ కేం ద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలని ,ముఖ్యం గా ఆక్సిజన్ సిలిండర్లు ఎప్పటికప్పుడు అందుబా టులో ఉంచాలని ,రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు ,వైద్యాధికారులు- సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,పీపీ కిట్లు ధరించాలని, భౌతిక దూరం పాటిస్తూ వ్యాక్సిన్ అందించాలని ,ఏ అవసరం ఉన్న వెంటనే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు ,ము



ఖ్యంగా వాడిన ఇంజెక్షన్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ,వాడిన ఇంజక్షన్ ను బర్నింగ్ చేయాలని ,మీ ఆరోగ్యం కూడా దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సేవ చేయాలని ,ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,ఎప్పటికప్పుడు వార్డులు- హాస్పటల్ అంతా శానిటేషన్ చేయించుకోవాలని తెలిపారు ,ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ,వైస్ చై ర్మన్ ,నియోజకవర్గ వైద్యాధికారులు ,మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు

## గరికపాడు చెక్పోస్ట్ లో రెమిడిసివిర్ ఇంజక్షన్లు స్వాధీనం



జగ్గయ్యపేట29ఏప్రిల్(ప్రజాపాలన)గరికపాడు చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ నుండి టి.యస్.ఆర్.టి.సి బస్సులో తరలిస్తున్న వంద రెమి డిసివిర్ ఇంజక్షనలు స్వాధీనం,బహిరంగ మార్కెట్ లో 100 ఇంజక్షన్ ల విలువ 35 వేల రూపాయలు ఉందని బ్లాక్ మార్కెట్ ద్వారా 40 లక్షల వరకు ఉంద ని వెల్లడించిన వకుల్ జిందాల్..వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం.గరికపాడు చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా హైదరాబాద్ నుండి టి.య స్.ఆర్.టి.సి బస్సులో తరలిస్తున్న వంద రెమిడిసివిర్ ఇంజక్షనలు స్వాధీనంచేసుకున్నారు గుంటూరు జిల్లా యడ్లపాడు గ్రామానికి చెందిన భూషయ్య మెమోరి యల్ నర్సింగ్ హౌమ్ కి చెందిన డా? కరికపాటి సు బ్బారావు తో పాటు సిబ్బంది అజయ్ కుమార్ ని అదుపులోనికి తీసుకున్న పోలీసులు.హైదరాబాద్ లో ని లాండ్ మార్క్ హాస్పటల్ లో గైనకాలజిస్ట్ గా పని చేస్తున్న డా? భవ్య ద్వారా అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడి.యడ్లపాడు గ్రామంలో నడుపుతు న్న హాస్పిటల్ కి ఏటువంటి కోవిడ్ అనుమతులు లే వని తెలిపిన వకుల్ జిందాల్..డా?భవ్య ని అదుపు లోనికి తీసుకొని విచారణ చేయాల్సి ఉందన్న వకుల్ జిందాల్..బహిరంగ మార్కెట్ లో 100 ఇంజక్షన్ ల వి లువ 35 వేల రూపాయలు ఉందని బ్లాక్ మార్కెట్ ద్వారా 40 లక్షల వరకు ఉందని వెల్లడించిన వకుల్ జిందాల్.








## ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

నరసరావుపేట, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ ఉంచి మినహాయించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మఒడి, విద్యా దీవెన తదితర పథకాలను అమలు చేయాలని, కార్మికులందరికీ ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ బోర్డులకు మున్సిపాలిటీ ల నుంచి చెల్లించవలసిన డబ్బులను వెంటనే జమ చేయాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు వారాంతపు, పండగ సెలవులు మంజూరు చేయాలని, కార్మికులందరికీ %ఎశీతీశీఖ% రక్షణ పరికరాలను పరికరాలైన మాస్కులు, చేతి గాజులు, శానిటైజర్ వారానికి ఒక సెట్టు అందజేయాలని, డిమాండ్ చేస్తూ నరసరావుపేటలోని ఐదు మచ్చర్ పాయింట్లు వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రాజు, సిలార్ మసూద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి %ఖఝతీఖజూబ% సాల్మన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నరసరావుపేట పట్టణ కార్యదర్శి డి యోహాన్, నరసింహారావు, పిట్ట ఏసు, వీరకుమార్, వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, ప్రసాద్ ఇంజనీరింగ్ విభాగం నాయకులు నాగభూషణం, సోమశేఖర్, వాసు, కె శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాస రావు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు

## మేము ఏమి చేయలేము:చేతులెత్తేసిన అధికారులు, ప్రభుత్వం

- **ఎటు చూసినా పేదవాడి కే నష్టం**
- **ఉన్నవాడు ఇంట్లో కూర్చొని తింటాడు**
- **మరి లేనోడు పరిస్థితి**
- **ఉప సభాపతి కోన రఘుపతి**

బాపట్ల ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:బాపట్ల పట్టణంలో సోమవారం నుంచి టీ షాపులు, సినిమా హాల్స్, బార్ షాపులు మొత్తం 15 రోజుల పాటు మూసి వేయాలి...నిబంధనలు పాటించాలి. మిగిలిన షాపులు ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతులు ఇస్తున్నాం....ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి....నిబంధనలు పాటించకపోతే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు...15 రోజులలో పరిస్థితులను పరిశీలిస్తాం... అనుకూలంగా ఉంటే సవరణ చేస్తాం...లేకపోతే మరల పెంచే అవకాశం ఉంది.

మెడికల్ షాపులకు నిబంధనలు వర్తించవు...

ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి..మే నెలలో కరోన వైరస్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కోన రఘుపతి డిఎస్పి శ్రీనివాస్ , మునిసిపల్ కమీషనర్ భాను ప్రతాప్,సి ఐ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 30, ఏప్రిల్ 2021

# ఈ దయనీయ స్థితి ఇంకెన్నాళ్ళు?

సాధ్యమైనంత త్వరగా కరోనా విపత్కర పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిజమైన సమాఖ్య స్ఫూర్తితో పని చేయాలి. ప్రజలు రోగాన్నైనా ఎదుర్కొనగలరు కానీ, రోగం సోకుతుందనే భయాన్ని ఎదుర్కోలేరన్న వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి. అంగారక గ్రహంపైన ఆక్సిజన్ తయారు చేస్తున్నట్టు అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రం నాసా కొద్దిరోజుల క్రితం ప్రకటించింది. శాంపిల్‌గా ఒక వ్యోమగామికి పది నిమిషాలపాటు సరిపోయే ఆక్సిజన్ తయారు చేశామని చెప్పింది. ఇకపై వ్యోమగాములకు ఆక్సిజన్ సమకూర్చి, అంకారకుడిపైకి పంపాల్సిన అవసరం లేదని కూడా ప్రకటించింది. కానీ, మన భరతభూమిపై ఏం జరుగుతోంది? ప్రాణవాయువు అందక ఆసుపత్రుల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతూనే ఉన్నాయి. పాలకులకు కొంచెం ముందుచూపు ఉండిఉంటే దేశ ప్రజలకు ఈ పరిస్థితి దాపురించేదా? 2020 మార్చిలో కరోనా దాడి మొదలైనప్పటి నుంచి దేశంలో ఆక్సిజన్‌కు డిమాండ్ పెరగడం మొదలైంది. ఆగస్టు నాటికి అది పతాకస్థాయికి చేరింది. ఆక్సిజన్ సరిపోవడం లేదని ఆసుపత్రులు, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుడే గగ్గోలు పెట్టాయి. ఎవరైనా ఆక్సిజన్ ప్లాంట్‌లు పెట్టుకోవడానికి ముందుకొస్తే అనుమతిస్తామని కేంద్రం కూడా చెప్పింది. కానీ ఆచరణలో ఏమైంది? గత అక్టోబర్ నాటికి 163 ప్లాంట్ల కోసం దరఖాస్తులొస్తే, రెండు రోజుల క్రితం అంటే సుమారు 8-9 నెలల తరువాత 33 ప్లాంట్లకు అనుమతులిచ్చారు. కానీ అప్పటికే ప్రతి ఆసుపత్రికి, ఇంకా అడిగిన పరిశ్రమలకు క్యాప్టివ్ ప్లాంట్లకు అనుమతించి ఉంటే ప్రస్తుత భయంకర పరిస్థితి దాపురించి ఉండేదా? పైగా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుకు భారీ పెట్టుబడి కూడా అవసరం లేదు. ఓ మోస్తరు ఆసుపత్రి ఈ ప్లాంటు పెట్టుకోవాలంటే అయ్యే ఖర్చు కేవలం కోటిన్నర. అసలు ప్రభుత్వమే ఈ ప్లాంటు ప్రతి ఆసుపత్రికి తప్పనిసరి అని నిబంధన విధించాల్సింది కదా! ప్రకృతి మాత అందించే ప్రాణవాయువు అందక మనుషులు మరణిస్తున్నారంటే లోపం ఎక్కడుందో విశ్లేషించి దిద్దుకోవాలి. ఇక, వ్యాక్సిన్ల తయారీలోనూ, పరిశోధనల్లోనూ ఎప్పుడు ముందుండే భారత ఫార్మా రంగం మరోసారి మన ఘనకీర్తిని ప్రపంచానికి చాటింది. భారత బయోటెక్, పుణె సీరం ఇనిస్టిట్యూట్‌లు మానవాళిని కాపాడే అత్యుత్తమ శ్రేణి వ్యాక్సిన్లు తయారు చేశాయి. ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ మేగజైన్ భారత్ బయోటెక్ సీఎండీ డాక్టర్ కృష్ణా ఎల్లా కవర్ పేజీ కథనాన్ని ప్రచురించింది. ఇదంతా మన ఘనత. కానీ దేశంలో జరుగుతున్నదేంటి! వ్యాక్సిన్ భారత పౌరులందరికీ అందేవిధంగా కేంద్రం చర్యలున్నాయా? అందరూ అనుమానించే విధంగా, మేధావులు వేలెత్తి చూపేవిధంగా వ్యాక్సిన్‌పై కేంద్రం తప్పుడు నిర్ణయాలు ఎందుకు తీసుకుంటోంది? సీరం ఇనిస్టిట్యూట్ సీఈవో అదర్ పూనావాలా వేర్వేరు వ్యాక్సిన్ ధరలను కేంద్రానికి తెలియకుండానే ప్రకటించాడా? పైగా ఏ ప్రాంతంలో రోగులు ఎక్కువగా ఉంటే ఆ ప్రాంతానికి ప్రియారిటీ ప్రాతిపదికన వ్యాక్సిన్ సరఫరా చేస్తూ, దేశం మొత్తం కవర్ చేయాలి. కానీ కేంద్రం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగానే కాకుండా హాస్యాస్పదంగా కూడా ఉంది. ఉత్పత్తి అయ్యే వ్యాక్సిన్‌లో 50 శాతం డోసులు కేంద్రం తీసుకుంటుందట. మిగతా 50 శాతం రాష్ట్రాలు, ప్రైవేటు వ్యవస్థలు పంచుకోవాలట. అంటే ప్రజల చేత ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాక్సిన్ కోసం ప్రైవేటు యాజమాన్యాలతోపాటు క్యూలో నిలబడి కొనుక్కోవాలా? అంతకంటే ముఖ్యమైనది ఏ వ్యాపారి అయినా ఎవరు ఎక్కువ ధర చెల్లిస్తే వారికే తన ఉత్పత్తిని విక్రయిస్తాడు. సహజంగానే ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు ఎక్కువరేటు ఇస్తాయి కాబట్టి వ్యాక్సిన్ తయారీ కంపెనీలు వాటికే ప్రాధాన్యమిస్తాయి. ఇక కేంద్రం తీసుకునే 50 శాతం వ్యాక్సిన్ల విషయంలో రాజకీయ ప్రయోజనాలు ఇమిడివున్నాయేమో అన్న అనుమానాలు ఉన్నాయి. ఎలా అంటే మొదట రెమిడెసివర్ ఇంజక్షన్లు స్వేచ్ఛా విపణిలో దొరికాయి. కానీ ఆ తరువాత మొత్తం ఇంజక్షన్లను కేంద్రం తన అధీనంలోకి తీసుకుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దమొత్తంలో రెమిడెసివర్ ఇంజక్షన్లు సరఫరా చేస్తూ, మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూసిందనే ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. ఉదాహరణకు తెలంగాణ ప్రభుత్వం నాలుగు లక్షల ఇంజక్షన్లు అడిగితే పది రోజుల తరువాత కేవలం 21 వేలు మాత్రమే సరఫరా చేసింది. అదే గుజరాత్‌కు లక్షా అరవై మూడు వేలు కేటాయించిందని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ తీవ్రమైన ఆరోపణ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాక్సిన్ కేటాయింపులు న్యాయబద్ధంగా జరుగుతాయనే నమ్మకం చాలా రాష్ట్రాలకు లేదు. ఇక, ప్రాణాలు అరచేత పెట్టుకుని వచ్చే రోగుల విషయంలో ఆసుపత్రుల యాజమాన్యాలు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయన్నది పచ్చి నిజం. ఏం టెస్టులు చేస్తున్నారో, ఎలాంటి మందులు వాడుతున్నారో, ఎంత వసూలు చేస్తున్నారో ఏమీ అర్థం కాని పరిస్థితి. ఇటీవల ఒక కరోనా రోగి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేరారు. ఆయనకు ఇన్సూరెన్స్ ఉండటంతో ఆసుపత్రి యాజమాన్యం ఉత్సాహంగా చేర్చుకుంది. వారం తరువాత ఇన్సూరెన్స్ కంపెనీ ఆ రోగికి క్లెయిమ్ ఇవ్వడానికి నిరాకరించింది. కారణం తెలిస్తే పరిస్థితి అర్థమవుతుంది. ఆ రోగికి, రోగానికి సంబంధం లేని టెస్టులు చేసి, తప్పుడు బిల్లులు వేశారని, అందుకే క్లెయిమ్ ఇవ్వలేమని ఇన్స్యూరెన్స్ కంపెనీ తేల్చి చెప్పింది. ఆ తరువాత పాపం ఆ పేద రోగి ఏబీఎన్ ఆంధ్రజ్యోతిని ఆశ్రయించడంతో అతనికి న్యాయం జరిగింది. ఈ ఒక్క ఘటన చాలు కరోనా పేరుతో జరుగుతున్న దోపిడీ ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి. ఆసుపత్రుల్లో జరుగుతున్న చికిత్సపైన గానీ, వేస్తున్న బిల్లులపైన గానీ రాష్ట్ర ప్రభుత్వాలకు నియంత్రణ లేదు, లేదా ఉద్దేశపూర్వకంగానే గాలికొదిలేశాయి. మరోవైపు అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు ఆసుపత్రుల్లో బెడ్లు దొరక్క రోగులు నరకం చూస్తున్నారు. కరోనా మొదటి దశకు, రెండో దశకు మధ్య ఏడాది కాలంలో వైద్య మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అనుసరించాయనడానికి బెడ్ల కొరత మరొక నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తమ పరిధిలోని అన్ని ఆసుపత్రుల్ని ఒక పూల్‌లోకి తీసుకురావాలి. ఆసుపత్రుల వారీగా బెడ్ల అవైలబిలిటీ పైన రోజూ కనీసం రెండు ప్రత్యేక బులెటిన్లు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రుల్లో టెస్టులు, వసూళ్లపైన ప్రభుత్వం జిల్లాల వారీగా రెగ్యులేటరీ కమిటీలను ఏర్పాటు చేయాలి. అన్నిటికీ మించి, పేద- మధ్య తరగతి కరోనా రోగులకు ఉచితంగా వైద్య చికిత్సను అందించాల్సిందే. అయితే ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ పథకంలో మాదిరిగా అక్రమాలకు పాల్పడకుండా కూడా రెగ్యులేటరీ కమిటీలు వ్యవహరించాలి. ప్రస్తుతానికి బాధాకరమే అయినా, వీలైనంత త్వరగా పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిజమైన సమాఖ్య స్ఫూర్తితో పని చేయాలి. ప్రజలు రోగాన్నైనా ఎదుర్కొనగలరు కానీ, రోగం సోకుతుందనే భయాన్ని ఎదుర్కోలేరన్న వాస్తవాన్ని గ్రహించాలి. ముఖ్యంగా జీవచ్ఛవాలుగా చికిత్స కోసం ఆసుపత్రుల వద్ద బారులు తీరి, శవాలుగా స్మశానాల వద్ద అంత్యక్రియల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన దయనీయ స్థితిని నివారించండి పాలకులారా...

# విషాణువు ముప్పులోనూ వికృత ధోరణులు

మనుషుల అభిజాత్యాలు, అహంకారాలు అన్ని చోట్లా చెల్లుతాయా? కరోనా మహమ్మారిపై సమర్థంగా పోరాడడంలో మన వైఫల్యానికి ప్రధాన కారణం అధిక సంఖ్యాకతత్వం (మెజారిటేరియనిజం). ఒక సమాజంలో మతం, భాష, సామాజికవర్గం పరంగా అధిక సంఖ్యలో ఉన్నవారే నిశ్చిత సర్వోత్కృష్టతకు హక్కు కలిగిఉంటారని, సంఘాన్ని మొత్తంగా ప్రభావితం చేసే నిర్ణయాలను తీసుకునే హక్కు వారికి మాత్రమే ఉంటుందని, ఉండాలని విశ్వసించే రాజకీయతత్వమే మెజారిటేరియనిజం. ఆ తత్వం జనాభాలో స్వల్పసంఖ్యలో గల ఒక ప్రజా సమూహం నుంచి అత్యధిక జనులను మినహాయిస్తుంది. ఇలా మినహాయించడం నిష్పాక్షికమూ కాదు, న్యాయబద్ధమూ కాదు (నరేంద్ర మోదీ రాజకీయాలు ఈ తరహా ప్రవర్తనకు ప్రాతినిధ్యం వహించడం లేదూ?). అలాగే సమాజం విశ్వసిస్తున్న, ఉన్నతంగా భావిస్తున్న వాటిని కూడా అధిక సంఖ్యాకతత్వం మినహాయిస్తుంది. కరోనాపై పోరులో మనం విఫలమవడానికి కారణం ఆ మినహాయింపు ధోరణులే, సందేహం లేదు. ఈ సమరంలో సమష్టి బాధ్యత, కరుణామయమైన అన్యోన్యత ఎంతో అవసరం. వివిధ సామాజిక సమూహాలు అంత తేలిగ్గా ఆమోదించని వాటిని కూడా అధిక సంఖ్యాకతత్వం సమర్థిస్తుంది. పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రజలు బాధలకు గురికావడంతో పాటు హింస కూడా అవసరమేనని ఆ తత్వం సమర్థిస్తుంది. సమాజంలోని ఒక వర్గాన్ని శత్రువుగా భావించే ధోరణితో ఈ సమర్థనీయత ప్రారంభమవుతుంది. భారతదేశ సందర్భంలో ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షే ఇందుకొక తార్కాణంగా చెప్పవచ్చు. దరిమిలా అది సమష్టి ఆలోచనా విధానాన్ని సంపూర్ణంగా ప్రభావితం చేస్తుంది. నిర్దిష్టవర్గాల పట్ల వివక్ష చూపడం అనేది అత్యంత సాధారణ విషయంగా చెలామణీ అయ్యేలా చేస్తుంది. తత్ఫలితంగా మనం మన సహపౌరులు కొన్ని స్పష్టమైన, సహేతుకమైన కారణాలతో ఎంతగా బాధపడుతున్నా, హింసకు లోనవుతున్నా మనలో ఎటువంటి సంవేదనలు ఉండవు. కరుణ జాలి, ఉత్పన్నం కావు. వలస కార్మికుల వెతల విషయంలో మనమెలా వ్యవహరించామో ఒకసారి గుర్తు చేసుకోండి. కొవిడ్ మహోగ్రంగా తాండవం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అసంఖ్యాక ప్రజలు ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్ సిలిండర్ల కోసం ఎంతగా యాతన పడుతున్నారో మరి చెప్పాలా? వారి బాధలు మనలను కది లిస్తున్నాయా? జడత్వం మనలను పూర్తిగా ఆవహించలేదూ? బహుశా రోగాలకు బాధపడడం, మరణించడం అనివార్యమనే కరోర వాస్తవం మన అంతఃశ్చేతనలో సంపూర్ణంగా నిండిపోయి ఉంటుంది. కనుకనే మనలో ఈ స్పందనారాహిత్యం. భయం, ఘనతను అందిపుచ్చుకునేందుకు ఆరాటం, బాధ్యతలను ఇతరుల మీదకు నెట్టడం వంటి ధోరణులు పెచ్చరిల్లిపోవడం సంస్థల, వ్యవస్థల పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. జవాబుదారీతనం లోపించిన వైనం ఎల్లెడలా కన్పిస్తోంది. ఇక విధి నిర్వహణలో అసమర్థత గురించి ప్రత్యేకంగా చెప్పాలా? కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో ఇవన్నీ మనకు తటస్థించడం లేదూ? మనలను వ్యధితులను చేయడం లేదూ? చికాకు పరచడం లేదూ? ప్రస్తుత ఆపత్కాలం ఎలాంటిది? స్వచ్ఛందంగా బాధ్యతలు తీసుకునేవారు, దృఢసంకల్పంతో తమ విధులు నిర్వర్తించేవారు మనకు అవసరమైన విపత్సమయమిది. అయితే మహమ్మారిపై పోరులో అటువంటి వారు ముఖ్యంగా ప్రభుత్వ పక్షాన ఎంతమంది కన్పిస్తున్నారు? నిర్భీకంగా కొల్ల గొట్టుకుపోయే సంస్కృతి మన సమాజంలో వర్ధిల్లుతోంది. ఒక వేళ చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు కించిత్ మేలు చేసి అందుకు నలుగురు నోటా పడితే అది 'నాయకుని' మనసులో అభద్రతాభావానికి కారణమవుతోంది! కేబినెట్, ఇతర రాజ్యాంగ వ్యవస్థల పనితీరులో ఇది స్పష్టంగా గోచరమవుతూనే ఉంది. అధికార వికేంద్రీకరణను అసంభవం చేస్తున్న విపత్కర ధోరణి అది. పరిస్థితులు సజావుగా సాగుతున్నప్పుడు నరేంద్రమోదీ బాధ్యతలన్నిటినీ కేంద్రీకరిస్తూ, ప్రజలకు జరుగుతున్న మేలు అంతా తన కృషి ఫలితమేనని చాటుకోవడం పరిపాటి అయింది. పరిస్థితులు ప్రతికూలమవుతున్నప్పుడు (వాక్సిన్ల, ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా విషయంలో విషమస్థితులే ఇందుకొక తార్కాణం) బాధ్యతలను 'వికేంద్రీకరించి, జరగవలసిన పనులకు రాష్ట్రాలే బాధ్యత వహించాలని నిర్దేశిస్తున్నారు! ఆధిపత్య సమూహాల ఆధిక్యతను ఒక ప్రమాణంగా నిరూపించడం, 'ఇతరుల'ను న్యూనపరచడం ఒక బలీయ ధోరణిగా ద్యోతకమవుతోంది. బలహీనులు, తక్కువ స్థాయి వారి పట్ల విద్వేష భావాన్ని రెచ్చగొడుతున్నారు. బలహీనవర్గాల వారి పట్ల విద్వేషం అధికసంఖ్యాకతత్వంలో ఒక ప్రధాన గుణం. 'మా తరువాతే మీ స్థానం' అంటూ వారికి పదే పదే పలు విధాల గుర్తుచేయడం మరో బలీయ ధోరణిగా ఉన్నది. ఇది పుండుపై కారం చల్లడం మినహా మరేమీ కాదు. అంతేకాదు, మానవతారాహిత్యానికి పరాకాష్ఠ. అలాంటి ధోరణులకు స్వస్తి చెప్పకపోవడం అటుంచి కనీసం సంయమనం పాటించడం అనేది కూడ జరగడం లేదు. అలా జరగడమంటే ఆ 'ఇతరులు' అది తమ బలహీనతగా, లేదా రాజీపడుతున్నట్టుగా పరిగణిస్తారని అధికసంఖ్యాక వర్గాలు భావిస్తున్నాయి. కుంభమేళా ఉత్సవాలకు విజయోత్సాహంతో అనుమతినిచ్చిన తీరులో ఆ ధోరణి స్పష్టంగా కన్పిస్తోంది. కరోనా వ్యాప్తికి తబ్లీఘీలను నిందిస్తూ ముస్లింల మతవేడుకలు, ఉత్సవాలను అనుమతించని తీరు ఆ విజయోత్సాహంలో రహస్యంగా సూచితమయింది మరి. ఇలా ఊహాత్మక ఆధిక్యతకు ఎనలేని ప్రాధాన్యమివ్వడమే 'ఆత్మహత్యాసదృశ అధికసంఖ్యాకత' ధోరణులకు దారితీసింది. కుంభమేళాలో 1700 మంది కరోనా బారిన పడ్డారు. ఉత్సవాలు జరుపుకునే పేరిట తమకు తాము హాని కొనితెచ్చుకోవడం ఒక వైరుధ్యం కాదూ! తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేయడం, తాము చేసిన తప్పుడు పనికి బాధ్యతను ఇతరులపై నెట్టడంపై అధిక సంఖ్యాకతత్వం ఆధారపడి ఉంది. వంచించడం, ఎత్తులు జిత్తులతో వ్యవహరించడం అనేది ఏదో యాదృచ్ఛికంగా జరిగేది కాదు. అది అధిక సంఖ్యాకతత్వపు తప్పనిసరి అవసరం. ఇతరుల పట్ల అన్యాయంగా ప్రవర్తించడం ఆధిక్యతాభావంతో వ్యవహరించేవారికి మద్దతు, భద్రతను సమకూరుస్తుంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేయడం, అందుకు ఇతరులపై నిందలు మోపడం అనే వాటిని పటిష్ఠ వ్యూహరచనా సమర్థత, అపూర్వ తెలివితేటలు, పుట్టుకతో వచ్చిన ఆధికత్యతకు చిహ్నాలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారానికి వచ్చిన తొలినాళ్ళ నుంచి ఆర్థికవ్యవస్థ పనితీరుకు సంబంధించిన గణాంకాలను ఎలా పదేపదే తిరగరాస్తున్నారో మనం చూశాం. ఢిల్లీ అల్లర్ల సందర్భంలో వాస్తవంగా వాటిని నిరోధించడానికి ప్రయత్నించిన వారినే ఆ చట్టవిరుద్ధ చర్యలకు ఎలా బాధ్యులను చేశారో కూడా మనం చూశాం. అల్లర్ల బాధితుల పునరావాసానికి తోడ్పడడమే నేరం అయిపోయింది పాలకుల దృష్టిలో. బాలలను ప్రాణాపాయం నుంచి రక్షించేందుకు ఆక్సిజన్ సిలిండర్ల కోసం ప్రయత్నించిన ఒక డాక్టర్‌ను ఎలా వేధింపులకు గురిచేసింది కూడా మనకు తెలుసు. తప్పుడు కథనాలను సృష్టించడం, నిర్హేతుకంగా, నిరంకుశంగా నిర్దోషులను కేసులలో ఇరికించడం అనేది 'ఆధునిక చాణక్యుడి' చాతుర్యంగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని బీమా కోరేగావ్ కేసులో తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించడం ఇందుకొక తార్కాణం అయితే అందులో రవ్వంత సత్యం లేదని నిపుణులు నిర్ధారించారు. ఈ ధోరణులు అన్నీ కరోనా మహమ్మారిపై పోరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా గురించి, అవి కొరవడడం వల్ల సంభవించిన మరణాల గురించి మనకు విశ్వసనీయ సమాచారం లేదు. వాక్సిన్ల నిల్వలు నిండుకునేసరికి నరేంద్ర మోదీ 'టీకా ఉత్సవ్'ను ప్రకటించారు! వాక్సిన్ల సరఫరాలు పూర్తిగా నిలిచిపోవడం, నిల్వలు ఏ మాత్రం లేని పరిస్థితి తలెత్తడంతో 18-45 సంవత్సరాల మధ్య వయస్సు వారందరికీ టీకాలు వేయాలని మోదీ ప్రభుత్వం ఆదేశించింది. వారికి టీకాలు వేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. మరి కర్తవ్య నిర్వహణ లో రాష్ట్రాలు విఫలమయితే, 18 ఏళ్ళు పైబడిన వారందరికీ టీకా వేసేందుకు కేంద్రం ఉదారంగా అనుమతి ఇచ్చినప్పటికీ రాష్ట్రాలు ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించడం లేదని మోదీ తప్పుపట్టే అవకాశం ఎంతైనా ఉంది. అధిక సంఖ్యాకతత్వంలో భాగంగా ఈ ధోరణులు, పద్ధతులు అన్నిటినీ అనుమతించిన వారే ఇప్పుడు వాటికి తామే బాధితులు అవుతున్నా ఏమీ మాట్లాడలేక పోతున్నారు. బహుశా, తమకు దాపురించిన అభద్రత, బాధ విషయాన్ని కూడా వారు అంగీకరించలేని పరిస్థితిలో ఉన్నారు.

# నిజాయితీయే అసలైన వ్యక్తిత్వ ఆభరణం..!

## (నేడు 'జాతీయ నిజాయితీ దినం' సందర్భంగా)

ఆకర్షణీయమైన వ్యక్తిత్వ ముఖ్య లక్షణాలుగా నీతి నిజాయితీ, కరుణ, సానుభూతి-సహానుభూతి, కృతజ్ఞతాభావం, వినయ సంపన్నత, ఓపిక, సహనశీలత, స్వీయ అవగాహన, సమస్యలను అధిగమించే సామర్థ్యం, సానుకూల దృక్పథం, విజ్ఞాన వివేకాలు, నిగ్రహం, నిస్వార్థత, ధైర్య సాహసాలు, నాయకత్వ లక్షణాలు, అంకితభావం, ఆత్మ విశ్వాసం వెన్నదలగునవి ప్రముఖంగా పేర్కొనబడినవి. వ్యక్తిగత జీవితంలో నిజాయితీకి అధిక ప్రాధాన్యత ఉన్నందున ప్రతి ఏటా ప్రపంచదేశాలు, ముఖ్యంగా అమెరికాలో 30 ఏప్రిల్ రోజున 'జాతీయ నిజాయితీ దినం (నేషనల్ హానెస్టీ డే)' పాటించుట జరుగుతున్నది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నీతి నిజాయితీకి అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 'ది బుక్ ఆఫ్ లైస్' రచయిత యం. హిర్ష్ గోంబర్గ్ చొరవతో 30 ఏప్రిల్ 1789న నిర్వహించిన జార్జ్ వాషింగ్టన్ ప్రథమ వార్షికోత్సవానికి గుర్తుగా 30 ఏప్రిల్‌న 'జాతీయ నిజాయితీ దినం' జరుపుకొనుట ఆనవాయితీ అయ్యింది. మానసిక శారీరక ఆరోగ్య ప్రదాత నిజాయితీ మాత్రమే అని నమ్ముదాం. ఒక అబద్ధాన్ని కప్పివుంచడానికి వంద అబద్ధాలు ఆడాల్సి వస్తుంది. దీనితో మానసిక ఒత్తిడి/ఆందోళన పెరిగి నిద్ర దూరం అవుతుంది. నిజాయితీ జీవితాంతం మనల్ని కాపాడే రక్షణ కవచంలా ఉంటుంది. నిజాయితీ అనేది కనబడే వస్తువు కాదు, అంతరంగంలో దాగి ఉంటూ, మన ప్రవర్తన ద్వారా బయట పడుతుంది. రాజకీయ నాయకుల్లో నీతి నిజాయితీ కొరవడితే అవినీతి, కుంభకోణాలు, అశ్రితపక్షపాతాలు, అబద్ధాలాడటం లాంటివి బయట పడతాయి. దాపరికం లేకుండా, సూటిగా, నిష్కపటంగా, సత్య ధర్మాలతో జీవితాలను సుసంపన్నం చేసుకోవాలనే ప్రచారాన్ని ఈ వేదికగా నిర్వహిస్తారు. ఒక పొరపాటును సత్వరమే సవరించుకోవడానికి మనకు అందుబాటులో ఉన్న ఆయుధమే నిజాయితీ అని గుర్తించు కోవాలి. వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా మానవ సంబంధాలను నిర్ణయంచే గుణం నిజాయితీ మాత్రమే. జాతీయ నిజాయితీ దినం రోజున ప్రతి ఒక్కరు తాము చేసిన పొరపాట్లు/తప్పులను మనస్ఫూర్తిగా అంగీకరించన, సన్మార్గంలో పయనించేందుకు ఉద్యుక్తులు కావాలి. జాతీయ నిజాయితీ దినం రోజున నిజాయితీగా ఉండే ప్రయత్నం చేయడం మరియు ఆ సద్గుణంలోని మాధుర్యాన్ని రుచి చూడడం మంచిది. మనం చేసే మంచి చెడులు, నీతి నిజాయితీ పనులు ముందుగా మనకు మాత్రమే పూర్తిగా తెలుస్తాయి. నిజాయితీని నమ్మిన వారు విలక్షణంగా గుర్తింపు పొందుతారు. నిజాయితీపరులు సమాజంలో అందరినీ సులభంగా ఆకర్షిస్తారు. మానవ సంబంధాలు పటిష్ట పడడానికి నిజాయితీ గుణమే దివ్య వెలుగుగా నిలుస్తుంది. నిజాయితీకి సమాజం పట్టం కట్టాలంటే ముందుగా నేను నిజాయితీపరున్ని కావాలి. అబద్ధాలను ఆశ్రయించిన వారు అనతి కాలంలోనే అంతం అవుతారు. నాయకులు నిజాయితీపరులు అయితే సమాజమంతా సన్మార్గంలో నడుస్తుంది. నిజాయితీ కొరవడిన నాయకుల మానసిక స్థితి అధమ స్థాయిలో పడిపోతుంది. అబద్ధాలు/అవినీతి కార్యాలను నమ్మేవారి మనసు చెదలు పట్టి క్రమంగా క్షీణిస్తుంది.

వివేకమనే పుస్తకంలో ప్రథమ పాఠం 'నిజాయితీ' అవుతుంది. నిజాయితీపరులు ఆరోగ్యంగా మరియు స్వచ్ఛమైన నవ్వులతో వర్ధిల్లుతారు. నిజాయితీని సదా పాటించటానికి ప్రయత్నం చేయాలి. కొన్ని సందర్భాల్లో నిజాయితీ ప్రదర్శన కొందరి మనసులను నొప్పించడ ప్రమాదం కూడా ఉంటుంది. నమ్మకం పెరగడానికి నిజాయితీ సహకరిస్తుందని మరువరాదు. బంధుమిత్రుల మనసు గెలవడానికి నిజాయితీ దోహదపడుతుంది. నిజాయితీపరుడు మరో నిజాయితీపరున్ని మాత్రమే ఆకర్షిస్తాడు. ప్రాణ స్నేహితులను దగ్గరకు చేర్చే లక్షణం నిజాయితీకి ఉంటుంది. నిజాయితీ ఉన్న చోట నమ్మకం తిష్టవేస్తుంది. నిజాయితీపరుల ప్రవర్తన వల్ల శత్రువులు కూడా పెరగవచ్చు. నిజం పలకడం కన్న దాయడానికి ధైర్యం ఎక్కువ కావాలి. అబద్ధాల జీవితానికి స్వస్తి పలకడానికి నిజాయితీ నీడను ఆశ్రయించాలి. చిన్నతనం నుంచే నిజాయితీ గుణాన్ని అలవర్చడం జరగాలి. నిజాయితీ నీడన దయ, క్రమశిక్షణ, సత్య పాలన, నైతికత లాంటి గుణాలు తిష్టవేస్తాయి. నిజాయితీ లోపించినపుడు దొంగతనం, లోభితనం, అపనమ్మకం, పిసినారితనం, మేసగించే లక్షణం, అబద్ధాలాడటం లాంటి అమానవీయ అవలక్షణాలు రాజ్యవేలుతాయి. సరళ జీవన (సింప్లిసిటీ) విధానానికి పునాది నిజాయితీ మాత్రమే. నిజాయితీపరుల సమాజం సస్యశ్యామలంగా, పచ్చని సంసారాలతో, నిత్య చిరునవ్వుల పంటలతో రామరాజ్యంలా వర్ధిల్లుతుంది. మనందరం నిజాయితీని అంతరంగ ఆభరణంగా ధరించి ప్రకాశవంతమైన వ్యక్తిత్వంతో జీవనయానాన్ని సాగిద్దాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
కరీంనగర్ - 9949700037

# కాగిత వెంకట్రావు లేని లోటు టిడిపికి తీరనిలోటు

బంటుమిల్లి (పెడన), ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: టిటిడి మాజీ చైర్మన్ పెడన మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో ఉంటున్నారు పాత మల్లేశ్వరం నియోజకవర్గం ప్రస్తుత పెడన నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల కృషి చేసేవారు మృదుస్వభావి మంచితనం ఆయనలో ఉంది అందరిని కలుపుకుపోయే వ్యక్తి ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే సమస్యను పరిష్కరించే సత్తా ఆయనలో ఉంది అందరిని అన్నా అన్నా అంటూ పిలిచి భుజంపై చేయి వేసి ఆప్యాయంగా పలకరించే కాగిత వెంకట్రావు ఇక లేరన్న నిజాన్ని ప్రజలు నమ్మలేకపోతున్నారు జిల్లాలోనే కాక రాష్ట్రంలో టిటిడి మాజీ చైర్మన్ గా బీసీ నేత గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఒకే పార్టీలో ఉండి శభాష్ అనిపించుకున్న వ్యక్తి కాగిత వెంకట్రావు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రివర్గంలో చోటు దక్కుతోంది అన్నా ఎన్నో ఆశలతో ఉండి చివరకు మంత్రివర్గంలో చోటు ఇవ్వకపోవడంతో కొంత నిరాశకు లోనయ్యారు అయినా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు కాగిత వెంకట్రావు కు భార్య కుమారుడు కుమార్తెలు ఉన్నారు కుమారుడు కృష్ణ ప్రసాద్ పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు కుమార్తె హైదరాబాదులో వైద్య సేవలు అందిస్తున్నారు వెంకట్ రావు మృతి పట్ల స్వగ్రామమైన నాగేశ్వర్ రావు పేట లో విషాద ఛాయలు అలుముకున్నాయి ఆయన భౌతిక కాయాన్ని వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాత్రికేయ సోదరులు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు



## కొండ దిగుతున్న కోడి ధరలు



బెల్లంకొండ: (ప్రజా పాలన) కరోనా ఎఫెక్ట్ కోళ్ల ఫారల పైన పడింది చికెన్ ధర రోజురోజుకు పడిపోతుంది ఒకవైపు వైరస్ మరోవైపు వేసవి కారణంగానే ధర తగ్గినట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు రాష్ట్రంలో చికెన్ ధర ఒక్కసారిగా పడిపోవడంతో పదిహేను రోజుల పరిధిలోనే వంద రూపాయలు తగ్గింది గత 15 రోజుల క్రితం 270 రూపాయలు ఉన్న చికెన్ ప్రస్తుతం 170 రూపాయల నుండి 180 రూపాయల వరకు అమ్మకాలు జరుపుతున్నారు వేసవికాలం కాబట్టి వినియోగం తగ్గుతుంది అనీ వ్యాపారస్తులు అంటున్నారు అయితే గత సంవత్సరం ఇదే సమయానికి చికెన్ కిలో 250 రూపాయలు అమ్మడం జరిగిందని అప్పుడు కరోన బారిన పడకుండా హిమ్యూనిటీ కోసం అం జనం ఎక్కువగా కొనుగోలు చేయడంతో చికెన్ ధరలు అమాంతం పెరిగాయి ఇప్పుడు ఆదివారాలు తప్ప మిగిలిన రోజుల్లో చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి వ్యాపారస్తులు చెబుతున్నారు చికెన్ తో పాటు కోడిగుడ్లు ధరలు కూడా తగ్గాయి ఒకవైపు వేసవి ఎండలకు ఫౌండ్రీ ఫారాల్లో కొన్ని కోళ్లు చెని పోవటంతో ఉన్నవాటిని దుకాణానికి తరలిస్తున్నారు మరోవైపు కరో నా ప్రభావంతో కూలీలు రాకపోవటంతో కోళ్ల పౌల్ట్రీలు మూతపడుతున్నాయని ఈ పరిమాణాలు కారణంగానే చికెన్ ధరలు తగ్గిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు ఈసారి తమను కరోనా గట్టి దెబ్బ కొట్టింది యజమానులు వాపోతున్నారు గతేడాది కరోనా కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నామనీ క రొన సెకండ్ వేవ్ మరింత గట్టిగా తాకిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గారు ఓవైపు ఫామ్ నిర్వహణలో వ్యయం పెరిగి పోతూ ఉండగా పెట్టుబడి రానీ పరిస్థితి నెలకొందని పౌల్ట్రీ యజమానులు తెలుపుతున్నారు.

## కరోనా పై అవగాహన కల్పించిన స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు




నందిగామ ఏప్రిల్ 29 ప్రజాపాలన:కరోనా మహమ్మారి రోజు రోజుకీ విజృంభిస్తున్న క్రమంలో రెవెన్యూ, పో లీ స్, మున్సిపల్ శాఖ అధికారులతో పట్టణ పుర వీధు ల్లో తిరుగుతూ కరోనా పై ప్రజలకు, వ్యాపార స్తు లకు నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మో హన రావు అవగాహనకల్పించారు.పట్టణంలోరోజుకరోనాకేసులు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక దూరం పాటిస్తూ మాస్కులు ధరిస్తూ అవ సరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దని ముఖ్యంగా వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలని కొను గోలు చేయటానికి వచ్చిన ప్రజలకు మాస్క్ ,లు ధరిం చాలని సామాజిక దూరం పాటించాలని శా నిటేషన్ ఎప్పటికప్పుడు అందుబాటులో వుండే వి ధంగా వా రికి అవగాహన చేయాలని నిబంధనలు అ తిక్రమిం చిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటా మని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్ర మంలో తహశీల్దార్ చంద్రశేఖర్, డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి, ము న్సిపల్ అధికారి జయరామ్, సిఐ కనకారావు ఎస్ఐ లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు

## యుద్ధ ప్రాతిపదికన త్రాగునీటి మరమ్మతులు

జగ్గయ్యపేట29ఏప్రిల్(ప్రజాపాలన)ధనంబోడు నందు అత్యవసర మరమ్మత్తులు చేపట్టిన మునిసిపల్ కమి షనర్ ఎం. సుభాస్ చంద్ర బోస్,ఈ ధనంబోడు నందు పైపు లైన్ పగిలి త్రాగు నీరు లీక్ అవుచున్నందున, యుద్ధప్రాతిపదికన జేసీబీని ఉపయోగించి మర మ్మ త్తులు చేపట్టి త్వరితగతిన సమస్యను పరిష్కరిం చే దుకు చర్యలు చేపట్టినట్లుగా మునిసిపల్ కమిషనర్ తెలిపారు. అదే విధంగా పట్టణం నందు ధనంబోడు, బంగారుపేట వంటి త్రాగునీరు సరఫరా ఆగిన ప్రదేశ ములకు వాటర్ ట్యాంకర్ ద్వార నీటిని సరఫరా చేస్తు న్నట్లు కమిషనర్ జగ్గయ్యపేట పురపాలక సంఘ వా రు తెలిపారు.





## గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ కోవిడ్ కేర్ సెంటర్‌ను ఆకస్మికం తనిఖీ

### ఫుడ్ కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం...గదుల్లో డాక్టర్ నంబర్లు తెలియజేయాలి






చిలకలూరిపేట, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో యాభై రెండు ఎకరాలు ఉన్న కోవిడ్ కేర్ సెంటర్ ను గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కరోనా చికిత్స పొందుతున్న వారి వార్డులకు వెళ్లి వారికి అందుతున్న వైద్యసహాయం, ఆహార సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి సరైన ఆహారం అందించడం లేదని నాణ్యత లోపించినట్లు జిల్లా కలెక్టర్ కు కరోనా పేషెంట్లు ఫిర్యాదు చేశారు. మంచినీటి వసతి సరిగాలేదని వారు ఆరోపించారు. దీంతో ఫుడ్ కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఇళ్లల్లో ఇటువంటి ఆహారం ఇలానే ఇస్తారా... కరోనా వచ్చి చికిత్స కోసం వచ్చిన వ్యక్తులను ఆహారం ఇలానే ఇస్తే ఎట్లా ఇది మనుషులు తినే ఆహారమేనా... అంటూ పలు ప్రశ్నలు సంధించారు..? మీరైతే ఇలానే తింటారా ... ఇంకోసారి జరిగితే వారిపై కేసు నమోదు చేస్తామని కలెక్టర్ కాంట్రాక్టర్ ను హెచ్చరించారు.

కోవిడ్ కేర్ సెంటర్ లో సరైన వైద్య సదుపాయాలు కల్పించి గదుల్లో డాక్టర్ సెల్ నంబర్లు తెలియజేయాలి అన్నారు. ఆహార వసతి, వారికి చికిత్స అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## 9 ఆస్పత్రుల్లో అవకతవకలు:ఫ్లైయింగ్ స్క్వాడ్ డిజి



విజయవాడ, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఆదేశాల మేరకు కరోనా చికిత్స పర్యవేక్షణకు ఏర్పాటైన ఫ్లైయింగ్ స్క్వాడ్ లు 35 ఆస్పత్రులను తనిఖీ చేసి 9 ఆస్పత్రుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తించి క్రిమినల్ చర్యలకు ఉపక్రమించామని డిజి విజిలెన్స్ శ్రీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ పేషెంట్లకు వైద్యం అందించడంలో జరుగుతున్న అవకతవకలపై పర్యవేక్షించడానికి ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయా ఆస్పత్రుల్లో ప్రభుత్వం ఆమోదించిన రేట్లకంటే అధికంగా పేషెంట్ల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఆరోగ్య శ్రీ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్స అందించడం లేదని, కేసులను తప్పుదోవ పట్టిస్తూ, రెమిడిసివిర్ ఇంజక్షన్లను దుర్వినియోగపరుస్తు న్నారని ఆయన తెలిపారు. సదరు 9 ఆస్పత్రులపై భారత శిక్షాస్మృతి, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ మరియు విపత్తు నివారణ చట్టం క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 3 కేసుల్లో ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2 కేసుల్లో నిందితులు పరారీలో ఉన్నారని పేర్కొంటూ మిగిలిన అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రైవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల్లో డిజిటల్ చెల్లింపులు ఆమోదించాలి:బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి

నరసరావుపేట, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో తక్షణమే డిజిటల్ చెల్లింపులు ఆమోదించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేయాలని భారతీయజనతాపార్టీ నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామ కృష్ణ అన్నారు. గురువారం మల్లమ్మ సెంటర్లోని భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నేడు కరోనా సెకండ్ వేవ్ విజృంభించి ప్రజల ఆరోగ్య,ఆర్థిక పరిస్థితిని అల్లకల్లోలంగా మారుస్తున్న వేళలో కోవిడ్ బారిన పడిన రోగులు మంచి చికిత్స కోసం,ఆక్సిజన్ బెడ్ల కోసం ప్రయివేటు ఆస్పత్రిలో జాయిన్ అవ్వాలని వెళుతున్నపుడు లిప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రిలు డిజిటల్ పేమెంట్ చెల్లవు,హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లదు,ఉద్యోగుల ఆరోగ్య పథకం ,ఆరోగ్యశ్రీ అనుమతించబడదు, కేవలం నగదు చెల్లి%శీ%పులను మాత్రమే ఆమోదిస్తాము అని చెప్పటం ప్రభుత్వ పాలసీకి వ్యతిరేక చర్య గా భారతీయ జనతాపార్టీ పరిగణిస్తున్నదని తెలిపారు.సాక్షాత్తు ప్రధాని,అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహమిస్తూఉంటే నేడు కరెన్సీ నోట్ల వలన కూడా కరోనా వ్యాప్తి చెందుతున్నదని శాస్త్రవేత్తలు చెపుతుంటే ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రిలు రోగుల వద్ద నుండి కార్డుల ద్వారా,హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా,డిజిటల్ చెల్లింపుల ద్వారా



ట్రాన్సక్షన్ చేసినట్లయితే తాము దోపిడీ చేసిన సొమ్ముకు లెక్కలు చెప్పవలసి వస్తున్నదన్న ఉద్దేశంతోనే కేవలము నగదు చెల్లి%శీ%పులకు మాత్రవే ఆమోదించి కరోనా రోగులకు చికిత్స చేయటం చాలా తీవ్రంగా పరిగణించాల్సి వస్తున్నదని అన్నారు.దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించివ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

## వావిలాల గోపాల కృష్ణయ్య వర్ధంతి వేడుకలు



సత్తనపల్లి, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారి వర్ధంతి సందర్భంగా , సత్తెనపల్లి పట్టణం లోని వావిలాల ఘాట్ లో ఆయన సమాధి దగ్గర ఆయనకు ఘన నివాళులు అర్పించిన సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ లిఅంబటి రాంబాబులి గారు, శాసన మండలి సభ్యులు శ్రీ లిడొక్కా మాణిక్య వర ప్రసాద్లి గారు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ లినిమ్మకాయల రాజా నారాయణలి గారు ,పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు.

## ప్రముఖ స్వతంత్ర సమరయోధులు గాంధేయవాది:చంద్రబాబు



సత్తనపల్లి, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి.. జోహార్ వావిలాల.. 2019 జనవరి 18న సత్తెనపల్లి పట్టణంలో అన్న నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా తారకరామ సాగర్ ను ప్రారంభించి అనంతరం వావిలాల ఘాట్ ను ప్రారంభించిన ఆనాటి ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు.. అన్నీ తానై అహర్నిశలు కృషి చేసి తారకరామ సాగర్ ను వావిలాల ఘాట్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన నిత్య కృషీవలుడు అభివృద్ధి ప్రదాత స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు గారు మీరు చేసిన అభివృద్ధి మరువదు సత్తనపల్లి గడ్డ జోహార్ వావిలాల... జోహార్ డాక్టర్ కోడెల.,. సయ్యద్ పెద కరిముల్లా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సత్తెనపల్లి

## మాజీ ఎమ్మెల్యే కాగిత ఇక లేరు



మచిలీపట్నం, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:నాటి మల్లేశ్వరం, నేటి పెడన నియోజకవర్గానికి నాలుగు సార్లు శాసన సభ్యునిగా, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా, ప్రభుత్వం విప్ గా విశిష్ట సేవలు అందించిన కాగిత వెంకట్రావు గారి మరణం ఆంధ్రప్రదేశ్ కు తీరని లోటు. స్నేహానికి మారుపేరు గా ,కులానికి మతానికి పార్టీలకు అతీతంగా అందరినీ, ఏరా అబ్బాయి ఎరా బాబాయ్ అని ఎంతో ప్రేమగా మాట్లాడే కాగిత వెంకట్రావు గారి మరణం బాధాకరం.. పెడన ఎం.ల్.ఏ అయినా, మచిలీపట్నం నియోజకవర్గంలో అనేక మందితో స్నేహాన్ని కొనసాగించటం వెంకట్రావు మంచితనం కి నిదర్శనం... కల్మషం లేని పెద్దయన వెంకట రావు గారి మరణం పెడన, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు. వెంకట్రావు కుమారుడు కృష్ణ ప్రసాద్ కు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, కాగిత వెంకట్రావు గారి ఆత్మకు శాంతి కలగాలని, వారికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని కోరుతూ కాగిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ.

## మే నెల లో వ్యక్తికి పది కేజీల పిడిఎస్ ఉచిత బియ్యం పంపిణీ:తాసిల్దార్ టి.మస్తాన్

బెల్లంకొండ: ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను సారం పిడిఎస్ మరియు పి ఎం జి కె వై బియ్యం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వ్యక్తికి ప్రస్తుతం ఐదు కేజీల కు బదులుగా మే నెల లో పది కేజీల బియ్యం ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని బెల్లంకొండ తాసిల్దార్ టీ .మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు అదే విధముగా పంచదార మరియు కందిపప్పు ను ప్రతి నెల మాదిరిగానే డబ్బులు చెల్లించి తీసుకోవాలని వారు కోరారు ఈ విషయాన్ని మండలంలోని రేషన్ కార్డుదారులందరూ గమనించగలరు వారు కోరారు కరోనా ఉధృతి ఎక్కువగా ఉండటంతో రేషన్ వాహనాల దగ్గర ప్రతి ఒక్కరు భౌతిక దూరం పాటించి మొఖానికి మాక్స్ ధరించి బియ్యం తీసుకోవాలని వారు తెలిపారు.

## మ్యాపింగ్ , రిజిస్ట్రేషన్ మరియు జియోటాకింగ్ లపై చర్చ

పెనుగంచిప్రోలు29-ఏప్రిల్(ప్రజాపాలన)పెనుగం చిప్రో లు మండలం తాసిల్దారు షాకీర్ నిషా బేగం అ ధ్యక్షత న ఎంపిడిఓ వారి కార్యాలయం నందు ఏఈ హౌసిం గ్,ఎంపీడీవో రాజు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులు , ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వారు పాల్గొని. హౌస్ సైట్ లో మ్యాపింగ్ , రిజిస్ట్రేషన్ మరియు జియోటాకింగ్ , జాబ్ కార్డ్ వంటి విషయాల గురించి మీటింగ్ లో చర్చించడం జరిగినది.



# కరోనాతో ఇబ్బందిపడే పాత్రికేయులకు వైద్య సేవల అనుసంధానానికి నోడల్ ఆఫీసర్లు

## – సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

గుంటూరు, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:ప్రస్తుతం కరోనా సెకండ్ వేవ్ విస్తృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో కరోనా మహమ్మారి బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాత్రికేయులకు వైద్య సేవలు అందించటంలో జిల్లా వైద్య యంత్రాంగానికి, పాత్రికేయులకు మధ్య అనుసంధాన కర్తలుగా పనిచేసేందుకు సమాచార శాఖ రాష్ట్ర స్థాయిలో ఒక సీనియర్ అధికారిని, జిల్లా స్థాయిలో శాఖాధిపతులను నోడల్ అధికారులుగా నియమించినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, కోవిడ్–19 రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. నోడల్ అధికారులు సంబంధిత జిల్లాలలో గుర్తించిన ఆసుపత్రిలో పాత్రికేయులకు వైద్య పరీక్షల నిర్వహణ నుంచి వైద్యం అందించటం, కోవిడ్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకునే వరకు సహాయకారిగా ఉంటూ అన్ని అవసరమైన వైద్య చర్యలను తీసుకోవలసిందిగా వారిని ఆదేశించారు. పాత్రికేయులకు వైద్యం అందించేందుకు రాష్ట్ర స్థాయిలో నోడల్ అధికారిగా సమాచార, పౌరసంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు పోతుల కిరణ్ కుమార్ (మొబైల్ నెం: 9121215223) ను నియమించామని, అదేవిధంగా ప్రతి జిల్లాలో సమాచార శాఖ (ఉప సంచాలకులు/సహాయ సంచాలకులు), సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను పాత్రికేయులకు అందుబాటులో ఉంచి ఎల్ల వేళలా వారికి సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాత్రికేయులు విధినిర్వహణలో భాగంగా అనేక ప్రాంతాలకు వెళ్లవలసి రావటం అలాంటి సందర్భంలో మాస్క్, శానిటైజర్ లు వాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత్రికేయుల విధినిర్వహణను దృష్టిలో ఉంచుకొని వారికి వ్యాధి నిరోధక టీకా (వ్యాక్సిన్) ను వేయించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలను తీసుకోవాల్సిందిగా నోడల్ అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కోవిడ్–19 బారినపడిన పాత్రికేయులకు ప్రత్యేకంగా ఆసుపత్రులలో బెడ్లు కేటాయించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక పక్క వైద్యులు కరోనా నియంత్రణకు ముందు వరుసలో నిలబడి వైద్యం అందిస్తున్నారని వారికి మీడియా కూడా సహకారం అందించాలన్నారు.

కోవిడ్ బారిన పడి చనిపోయిన పాత్రికేయులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 5 లక్షలు సాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందుకు సంబంధించిన దరఖాస్తు ఫారం మరియు అన్ని వివరాలతో కూడిన డాక్యుమెంట్లను జిల్లాలోని సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులకు అందజేయాల్సిందిగా కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.



## “మాజీ సైనికులారా.. మేమున్నాం భయపడొద్దు”:తాంధ్ర సాంబశివరావు

బాపట్ల, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులకు తెలియజేయునది ఏమనగా.... ఎవరైనా మాజీ సైనికులు కరోనా వ్యాధి బారిన పడి వ్యాది తీవ్రత ఎక్కువై ఇబ్బంది పడుతున్న యెడల మన అసోషియేషన్ కి తెలియజేసినట్లయితే మన అసోసియేషన్ తరపున, బాపట్ల శాసన సభ్యులు గౌరవ ఉపసభాపతి శ్రీ కోన రఘుపతి సహకారంతో మరియు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ సహాయ సహకారాలతో అవసరమైతే జిల్లా కలెక్టర్ గారితో కూడా మాట్లాడి, పేషెంట్ పరిస్థితిని బట్టి ఆక్సిజన్, హాస్పిటల్ బెడ్ మరియు ఇతర సౌకర్యాలు కల్పించుటకు మా వంతు సహాయం చేయుటకు మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము. ఈ విషయమై సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ మరియు ఇతర అధికారులు అదేవిధంగా గౌరవ ఉపసభాపతి కోన రఘుపతి తో సంప్రదింపులు జరుపుతున్నాము అని తెలియజేస్తున్నాము. ఉపసభాపతి కోన రఘుపతి అదేవిధంగా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ అధికారులు సహాయం చేయుటకు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాము. దయచేసి మాజీ సైనిక సభ్యులు గమనించి సంప్రదించగలరని మనవి.

## గ్రామాల్లో సభలు సమావేశాలు నిషేధం

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:కరోనా కేసులు ఉధృతం అవుతున్న దృష్ట్యా పొన్నూరు మండల పరిధిలోని గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అరెస్టు నేపథ్యంలో సభలు, సమావేశాలు, నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేయడానికి పోలీసుల అనుమతి లేదని పొన్నూరు రూరల్ ఎస్ఐ భాగ్యరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కరోనా ప్రబలకుండా పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజలందరూ కరోనా వైరస్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి:డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ



నరసరావుపేట, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వల్ల జాగ్రత్తగా ఉండాలని అనన్య హాస్పటల్స్ అధినేత డా.సింగరాజు సాయికృష్ణ అన్నారు . గురువారం హాస్పటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డా.సింగరాజు సాయి కృష్ణ మాట్లాడుతూ కరోనా వైరస్ వల్ల అతి ప్రమాదకరమైన ఊపిరితిత్తుల వ్యాధి వచ్చే అవకాశం ఉందని ప్రస్తుతం సెకండ్ వే భారతదేశాన్ని వణికిస్తున్న అతి భయంకరమైన వైరస్ కరోనా అన్నారు. కరోనా వైరస్ ఒక మనిషి నుండిమరోమనిషికి వీల్చే గాలిద్వారా వ్యాపిస్తుందని ఇప్పటికేఈ వ్యాధి సోకిన రోగులు చికిత్సపొందుతున్నారని కరోనా వైరస్ ప్రభావం రోగి ఊపిరితిత్తులకు సోకి (న్యూమోనియా) వ్యాధి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే ప్రాణానికి చాలా ప్రమాదమని జలుబు,పొడిదగ్గు,విపరీతమైన నీరసం,జ్వరం,శ్వాసతీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతున్న వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉండవచ్చని తరచుగా చేతులను శుభ్రపరచుకోవడం,నోరు లేదా ముక్కును మాస్క్ తో కప్పి ఉంచడం,జలుబు,దగ్గు లక్షణాలు ఉన్న వారిపట్ల దూరంగా ఉండడం వలన తగు జాగ్రత్తలు పాటించినవారవుతారని కరోనా వైరస్ వ్యాధి వృద్ధాప్యంలో ఉన్నవారికి,గర్భం దాల్చిన మహిళలకు,దీర్ఘకాలిక ఊపిరితిత్తులు,గుండె,కిడ్నీ మరియు క్యాన్సర్ వ్యాధులకు చికిత్స పొందేవారిలో త్వరగా వ్యాపించే అవకాశంఉన్నందున పై లక్షణాలతో భాధపడేవారు వెంటనే సంబంధిత వైద్యుని సంప్రదించి తక్షణమే చికిత్సపొందాలని కరోనా వైరస్ బారినపడకుండా ప్రజలను కాపాడేందుకు వ్యాధి లక్షణాలు,తగు జాగ్రత్తలు తీసుకోవాలని కరోనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దగ్గినప్పుడు తుమ్మినప్పుడు కచ్చి పు అడ్డం పెట్టుకోవాలని ఆయన అన్నారు.

## ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి: బాపట్ల రూరల్ ఎస్సై కిరణ్



బాపట్ల, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:బాపట్ల పట్టణంలో సోమవారం నుంచి టీ షాపులు, సినిమా హాల్స్, బార్ షాపులు మొత్తం 15 రోజుల పాటు మూసి వేయాలి...నిబంధనలు పాటించాలిమిగిలిన షాపులు ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతులు ఇస్తున్నాం....ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి....నిబంధనలు పాటించకపోతే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు...15 రోజులలో పరిస్థితులను పరిశీలిస్తాం... అనుకూలంగా ఉంటే సవరణ చేస్తాం...లేకపోతే మరల పెంచే అవకాశం ఉంది.మెడికల్ షాపులకు నిబంధనలు వర్తించవు...ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి..మే నెలలో కరోన వైరస్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బాపట్ల మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో కలియతిరుగుతూ హెచ్చరిస్తున్నా ఎస్ ఐ కిరణ్ రాంనగర్, ఆదర్శనగర్ గ్రామాల్లో కరోనా పట్ల అవగాహన, ముందు జాగ్రత్తలు తెలుపుతున్న రూరల్ యస్.ఐ కిరణ్, సిబ్బంది

## తాడిపత్రిలో పెద్దారెడ్డి హర్ట్...!



అనంతపురం, ఏప్రిల్ 29, :అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో దాదాపు 40 ఏళ్ల రాజకీయం నడిపిన జేసీ బ్రదర్స్‌కు షాకిస్తూ .. గత ఎన్నికల్లో వైసీపీ తరపున కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం దక్కించుకున్నారు. తన హవా కావొచ్చు.. పార్టీ దూకుడు కావొచ్చు. మొత్తానికి ఈ నియోజకవర్గంలో వైసీపీ పాగా అయితే వేసింది. దీంతో ఇంకేముంది.. జేసీ వర్గం పని అయిపోయిందని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్యే పెద్దారెడ్డి భావించారు. తొలి యేడాది జేసీ ఫ్యామిలీ సైలెంట్‌గా ఉండడంతో పెద్దారెడ్డి హడావిడి మామూలుగా లేదు. ఇక ఆ తర్వాత పెద్దారెడ్డి ఆధిపత్య రాజకీయాలకు తెరదీశారు. నేరుగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి మరీ.. హెచ్చరించి వచ్చారు. దీంతో ఇంకేముంది.. తాడిపత్రిలో జేసీ వర్గం పని అయిపోయిందనే అనుకున్నారు అందరూ.అనూహ్యంగా.. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి విజయం సాధించి కౌన్సిల్ పీఠాన్ని దక్కించుకున్నారు. ఏపీలో జరిగిన కార్పోరేషన్, మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ గెలిచిన ఏకైక మున్సిపాల్టీ తాడిపత్రి ఒక్కటే. ఈ పరిణామం.. సహజంగానే ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై ప్రభావం చూపింది. ఆయన దూకుడు రాజకీయం వల్లే.. సేవ్ తాడిపత్రి నినాదంతో జేసీ వర్గం దూసుకుపోయి.. సింపతీ పాలిటిక్స్ గెలిపించాయని.. పెద్దారెడ్డి సైలెంట్ గా ఉంటే.. వైసీపీనే విజయం దక్కించుకుని ఉండేదని.. వైసీపీలోనే నాయకులు గుసగుసలాడుతున్నారు.ఇక, పరిషత్ ఎన్నికల్లో పెద్దారెడ్డిని పక్కన పెట్టిన అనంతపురం ఎంపీ.. తలారి రంగయ్య.. తనే అన్నీ అయి చక్రం తిప్పారు. ఇది.. పెద్దారెడ్డి పెద్దరికానికే పెద్ద ఇబ్బందిగా మారిపోయింది. పోనీ.. సాహసం చేసి.. ఎంపీని ఎదిరించాలని అనుకుంటే.. తాడిపత్రి ఓటమి.. ఆయనను కలవరపెడుతోందని.. అనుచరులు చెబుతున్నారు. పోనీ సైలెంట్‌గా ఉంటే.. ప్రత్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఒక్క ప్రత్యర్థుల నుంచే కాకుండా.. సొంత పార్టీలోని సీనియర్లు కూడా పెద్దారెడ్డిపై విమర్శలు చేస్తున్నారు.ఈ పరిణామాలతో హర్ట్ అయిన.. పెద్దారెడ్డి.. పార్టీకి దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గంలోనూ గతంలో ఉన్నంత యాక్టివ్‌గా కనిపించడం లేదని టాక్ నడుస్తోంది. మరి వచ్చే ఎన్నికల నాటికి ఆయనకు టికెట్ దక్కుతుందా ? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారిందని అంటున్నారు పరిశీలకులు. ఒకే ఒక్క ఓటమి పెద్దారెడ్డి జీవితాన్ని పూర్తిగా తల్లకిందులు చేసిన పరిస్థితే ఉంది.

## పాల బిల్లుల చెల్లింపు లలో మోసం



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :సంగం డెయిరీ లో అక్రమాలకు పాల్పడి ఏసీబీ వారికి అరెస్టయిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యవహారాల పై వల్లభరావు పాలెం గ్రామ పాడి రైతులు, పాల ఉత్పత్తి దారులు గురువారం నిరసన గళం విప్పారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ పొన్నూరు మండలంలోని మా వల్లభరావు పాలెం గ్రామంలో మేము అనేక సంవత్సరాలు నుండి సంగం డెయిరీ పాల ఉత్పత్తి దారుల గా ఉన్నా మేము పొందిన రాయితీలు, బోనస్ లు ఏమీ లేవు. మహా అయితే స్టీల్ గ్లాసులు, టిఫిన్ బాక్సులు ఇచ్చి సరిపెట్టారు. డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర వారి సామాజిక వర్గం వారిని డైరెక్టర్లుగా, ప్రెసిడెంట్లుగా నియమించారు. పాలు పోసే మాకు వెన్న శాతం కూడా వేయకుండా వారి ఇష్టానుసారంగా అక్రమాలు చేస్తూ గడిపారు. మా పాల ఉత్పత్తిదారులను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. దానికి ప్రతిఫలమే ఈరోజు దూళిపాళ్ల నరేంద్ర హైకోర్ట్ కి విన్నవించుకున్న క్వాష్ పిటిషన్ ను కూడా రద్దు చేసిన విషయాన్ని గమనించుకోవాలన్నారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అమూల్ పాల సంస్థ ద్వారా ప్రతి గ్రామానికి చేరువ చేసి 5 రూపాయల నుండి 10 రూపాయల వరకు లాభం చూపిస్తూ ప్రతి ఒక్క పాడి రైతుకూ లాభం చూపించే విధంగా తోడ్పాటు నందించడం దానికి తగ్గట్టుగా స్థానిక శాసనసభ సభ్యులు కిలారి వెంకట రోశయ్య ఈ నియోజకవర్గ ప్రతి పాడి రైతులందరికీ వెన్నుదన్నుగా ఉండి అమూల్ సంస్థ ద్వారా మాకు లాభం చూపించటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## ధూళిపాళ్ల అరెస్టు ప్రభుత్వ కుట్ర




పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో పాల డైరీలను ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలో భాగంగా దశాబ్దాలుగా మా ఎదుగుదలలో భాగమైన సంగం డెయిరి ని నిర్వీర్యం చేసే క్రమంలో జరిగిన కుట్ర అని పొన్నూరు మండలంలోని పచ్చల తాడిపర్రు గ్రామ పాలవుత్పత్తి దారులు నిరసన తెలిపారు. గురువారం పలువురు పాడి రైతులు నిరసన దీక్షలో పాల్గొన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇప్పటికయినా ధూళిపాళ్ల ను విడుదల చేయాలని, సంగం డెయిరీ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# దూరమవుతున్న విష్ణుకుమార్ రాజు

విశాఖపట్టణం, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీలో చాలా మంది నాయకులు.. రాజకీయాల్లోనే ఉన్నప్పటికీ.. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అంటే.. ఎన్నికల వేళ పోటీకి దూరంగా ఉంటున్నారు. తాము రాజకీయాల్లోనే ఉంటామని.. సలహాలు, సూచనలు పార్టీకి అందిస్తామని.. కానీ.. ప్రజాక్షేత్రంలో మాత్రం పోటీ చేయమని గతంలోనే కామినేని శ్రీనివాస్, కంభంపాటి హరిబాబు.. వంటివారు చెప్పేశారు. దీంతో పోటీ చేసే వారి కోసం.. 2019 ఎన్నికల్లో బీజేపీ ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. కొన్ని నియోజకవర్గాల్లో పెద్దగా ప్రజాబలం లేని నాయకులకు సైతం టికెట్‌లు ఇవ్వాల్సి వచ్చిం టది.వాస్తవానికి ఎంత రాజకీయ నేత అయినా.. ప్రజా బలం ఉంటే.. పోటీ చేయడం రాజకీయాల్లో రివాజు. పైగా ఇతర పార్టీల్లో ఎలాంటి ప్రజా బలం లేని నాయకులు కూడా.. పోటీ చేస్తామని..ముందుకు వస్తున్నారు. కానీ, బీజేపీలో అంతో ఇంతో ప్రజాబలం ఉన్న నాయకులు రాజకీయాలు చేస్తాం కానీ, పోటీ మాత్రం చేయమని చెబుతున్నారు. దీనికి కారణాలు ఏంటి? అనే విషయంపై పార్టీ ఇప్పటి వరకు దృష్టి పెట్టకపోవడం గమనార్హం. దీనిపై అంతర్గతంగా కూడా చర్చించలేదు. పోయే వారు పోయినా.. కొత్తవారికి అవకాశం ఇస్తా మనే ఆలోచనో.. లేక మరేమిటో తెలియదు కానీ.. బీజేపీలో ఒక విధమైన పరిస్థితి మాత్రం కనిపిస్తోంది.సరే! ఇప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి బీజేపీకి ఎదురైంది. విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు.. పార్టీలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతిపక్షాలపై విమర్శ లు చేయడంలోను.. ప్రస్తుతం అధికార పక్షంలో ఉన్న వైసీపీని ఇబ్బంది పెట్టడంలోను.. విమర్శలు చేయడంలోను ఆయన ముందున్నారు. నాడు ఆయన అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నా చంద్రబాబు, జగన్ ఇద్దరితోనూ సత్సంబంధాలు పెట్టుకుని లౌక్యమైన రాజకీయ నేతగా పేరు తెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఆ తర్వాత సైలెంట్ అయ్యారు.పార్టీలోనూ ఎందుకో గాని ఆయనకు పెద్దగా గుర్తింపు లేకుండా పోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నట్టు వెలుగు చూసింది. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లోను, కార్పొరేషన్ ఎన్నికల్లోనూ బీజేపీ ఎక్కడా సత్తా చాటలేక పోయింది. ఈ క్రమంలో విశాఖలోనూ పార్టీ చతికిల పడింది. ముఖ్యంగా ఉత్తర నియోజకవర్గంలోని ఒక్క డివిజన్ లో కూడా బీజేపీ గెలవలేదు.. సరికదా విష్ణు ప్రభావం ఏ మాత్రం లేదు. దీనిపై అంతర్గతం గా జరిగిన చర్చలో విష్ణు ఒకింత వైరాగ్యం ప్రదర్శించారు. వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేయకుండా ఉంటే బెటర్ ! అని ఆయన వ్యాఖ్యానించినట్టు పార్టీలో చర్చ జరుగుతోంది. అయితే.. దీనిని ఆయన బహిరంగంగా ప్రకటించకపోయి నా.. ప్రస్తుతం జరుగుతున్న తిరుపతి ఉప ఎన్నికల తర్వాత.. ప్రకటించడం ఖాయమని తెలుస్తోంది. దీనికి కారణం ఏంటి? ఎందుకు ? ఇలా యూటర్న్ తీసుకున్నారు?

## మండలంలో నైట్ కర్ఫ్యూ విధింపు:బెల్లంకొండ ఎస్ ఐ కె. రాజశేఖర్



బెల్లంకొండ :(ప్రజా పాలన) ఆంధ్ర ప్రదేశ్ దేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బెల్లంకొండ మండలం లోని కోవిడ్ 19 కారణంగా రాత్రి తొమ్మిది గంటల నుండి ఉదయం 5 గంటల వరకు నైట్ కర్ఫ్యూ విధించడం జరిగిందని బెల్లంకొండ ఎస్ఐ కే రాజశేఖర్ తెలిపారు దీనిని అమలు పరచడంలో భాగంగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాత్రి 9 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలకు తెలియపరిచారు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే అలాంటి వాహనదారులపై కేసు నమోదు చేసి ఆ వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని సీజ్ చేసిన వాహనాన్ని కోర్టుకు పంపించి జరిమానా విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# న్యాయస్థానాలదే కీలకపాత్ర...

రాజకీయాల్లో ఎవరూ ఏమీ చెప్పక్కర్లేదు. లోపాలను ప్రత్యర్థులే పరస్పరం బయటపెట్టుకుంటారు. అధికారపక్షంపై ప్రతిపక్షం, ప్రతిపక్షాలపై అధికారపార్టీ నిరంతరం ఆరోపణలు చేసుకుంటూ ఉ:టాయి. నిజానికి చాలా వరకూ రెండూ నిజమే అయి ఉంటాయి. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించుకుంటూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నారు అధికార పార్టీ నాయకులు అంటూ ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. ఉపద్రవం ఉప్పెనలా చుట్టుముట్టుతుంటే చుట్ట కాల్చుకుందామనుకునే సంకుచిత 'నారో' మనస్తత్వంతో ప్రవరిస్తున్నారు ప్రతిపక్ష నాయకులు అంటూ అధికారపార్టీలు విమర్శిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇదే సాగుతోంది. ఈ కష్ట కాలాన్ని అధిగమించడానికి నా పాత్ర ఏమిటి? నీపాత్ర ఏమిటనే ఆత్మవిమర్శ మాత్రం ఎవరూ చేసుకోవడం లేదు. ప్రధానమంత్రి రిజైన్ చేయాలంటూ సోషల్ మీడియాలో మొదలైన హాష్ ట్యాగ్ ట్రెండింగ్ గా కొనసాగడంపై బీజేపీ కారాలు మిరియాలు నూరుతోంది. ఇందులో ప్రతిపక్షాల కుట్ర ఉందని అక్కసు వెళిగక్కుతోంది. గత ఏడాది కరోనా కట్టడి విషయంలో తనకు లభించిన ప్రతిష్ఠను తాజాగా చేజేతులారా ప్రధాని మంట గలుపుకున్నారు. ప్రజారోగ్యం కంటే రాజకీయ ప్రాధాన్యాలకు పెద్ద పీట వేయడమే ఇందుకు కారణం. దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగానే ఆయన ప్రతిష్ఠకు తీరని దెబ్బ తగిలింది. దీంతో దేశ విదేశాల్లోని మోడీ వ్యతిరేకులంతా సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టిస్తున్నారు. దేశంలో జాతీయంగానూ, రాష్ట్రాల్లోనూ అదికార పార్టీలు చాలా అసహనంగా ఉన్నాయి. ఉద్దేశ పూర్వకం కాకపోవచ్చు కానీ తీవ్రతను గుర్తించడంలో విఫలమయ్యాయి. దానిని అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పి , సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయవచ్చు. విమర్శలకు అతీతంగా తమ పని తాము చేసుకుపోవచ్చు. కానీ అహం అడ్డువస్తోంది. తాము సమర్థులమని, తమ తప్పేం లేదని చెప్పడానికే అధికార పార్టీలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ప్రధాని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంతా తప్పు చేశారు . పొరపాటు అంచనాతో కరోనా పట్ల నిర్లక్ష్యం వహించారు. ఇది నిజం. దేశంలో మీడియాను కూడా అధికారపార్టీలకు వ్యతిరేకంగా వార్తలు వేయకుండా నయానో భయానో నియంత్రించారు. కానీ ప్రస్తుతం ప్రపంచ మీడియా వేలెత్తి చూపుతోంది. భారత్ మీడియా ద్వైధీ భావం కూడా ఇందుకు కారణం. దేశీయ మీడియా ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. కానీ ప్రభుత్వాలు ఏం చేయాలనే విషయమై నిలదీయడంలో సరైన మార్గదర్శకత్వం వహించడం లేదు. ఫలితంగానే ఇండియాలో ఏదో జరిగిపోతోందని అంతర్జాతీయ మాధ్యమాలు హడావిడి మొదలు పెట్టాయి. ఏదేమైనా దేశ ప్రతిష్ఠ బజారున పడింది. మన దేశం నుంచి విమాన యానంపై నిషేధాలు, ఆంక్షలు విధిస్తున్నాయి వివిధ దేశాలు. యూనియన్ ప్రభుత్వమే కాదు, రాష్ట్రాలు సైతం ఈ విషయంలో ఇబ్బందికరమైన పరిస్తితిని చవి చూస్తున్నాయి. ప్రతిపక్షాలు బాధ్యతాయుతమైన పాత్రలో లేవు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఉండగానే ఎన్నికలు పెట్టాలని పట్టుబట్టి రాజకీయ సమరం చేసింది తెలుగుదేశం. అప్పటికింకా కరోనా ముప్పు పూర్తిగా తొలగిపోలేదు. ప్రభుత్వం తనకు నచ్చిన కమిషనర్ ను నియమించుకుంటే రాజకీయంగా టీడీపీకి ఏదో అన్యాయం జరిగిపోతుందని ఆ పార్టీ బావించింది. తాజాగా తిరుపతి ఉప ఎన్నికలో అధికారపార్టీకంటే ఎక్కువగా ర్యాలీలు, సమావేశాలతో చంద్రబాబు, లోకేశ్ సహా టీడీపీ అగ్రనాయకులు హడావిడి చేశారు. ఎన్నికల తంతు ముగిసిన వెంటనే కరోనా గుర్తుకు వచ్చింది. పదోతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు ఆపాలంటూ ఉద్యమం చేస్తామంటున్నారు లోకేశ్. అసలు ప్రతిపక్ష అగ్రనాయకులిద్దరూ హైదరాబాద్ కు పరిమితమవుతూ, అక్కడే నివసిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ఉద్యమమేమిటని ఎగతాళి చేస్తోంది అధికార వైసీపీ. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెసులు కూడా ఖమ్మం, వరంగల్ వంటి చోట్ల తమ ప్రతిష్ఠను కాపాడుకోవడానికి పాకులాడుతున్నాయి. ఎన్నికలనేవి ఆయా పార్టీలకు ప్రజల ప్రాణాల కంటే ప్రతిష్మాత్మకంగా మారడమే విషాదం. ఉన్నత న్యాయస్థానాలకు సకాలంలో జోక్యం చేసుకునే అధికారం ఉంది. కానీ అంతా అయిపోయాక సూక్తులు చెప్పడం విచిత్రంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య ప్రక్రియ కంటే పౌరుల ప్రాణాలు అత్యంత విలువైనవి. జీవించే హక్కు ప్రాథమిక హక్కుల్లో భాగం. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నికల కమిషన్ అడ్డగోలు నిర్ణయాలతో రెచ్చిపోతుంటే అడ్డుకట్ట వేసే అధికారం కోర్టులకు ఉ:టుంది. న్యాయస్థానం జోక్యం చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేవు. కానీ పశ్చిమబెంగాల్ హైకోర్టు వ్యాఖ్యలు, తాజాగా తమిళనాడు హైకోర్టు వ్యాఖ్యలు చేతులు కాలిన తర్వాత ఎన్నికల కమిషన్ కు సూక్తులు చెబుతున్న తీరును తలపించాయి. గడచిన ఆరునెలలుగా ప్రభుత్వాలు పూర్తిగా రాజకీయాల వైపు ద్రుష్టి పెట్టాయి. ఎన్నికల కమిషన్ తో పాటు అన్ని వ్యవస్థలూ వేరే గ్రహంలో ఉన్నట్లుగానే ప్రవర్తించాయి. ఫలితంగానే కరోనా విజృంభణ కు దారి తీసింది. న్యాయస్తానాలైనా తమకున్న విశేష రాజ్యాంగాధికారాలతో జోక్యం చేసుకుని ఉంటే పరిస్థితులు చక్కబడి ఉండేవి. ప్రభుత్వాలు తమ తీరును పునరాలోచన చేసుకుని ఉండేవి.

## కోర్టు వైపు.. పార్టీల చూపు



తిరుపతి, ఏప్రిల్ 29, :తిరుపతి బై పోల్ ఎన్నికలను అన్ని పార్టీలూ సీరియస్ గా తీసుకున్నాయి. బీజేపీ సత్తా, జనసేన బలం, టీడీపీ పరువు, వైసీపీ ప్రతిష్ట అన్న మాదిరిగా ఎన్నికలు జరిగాయి. ఎలాగైనా గెలిచి ప్రజల్లో మళ్లీ స్థానం సంపాదించాలని బీజేపీ, జనసేన ఆరాటపడ్డాయి. అలాగే టీడీపీ కూడా గత అన్ని ఎన్నికల్లో ఓడిపోయినా.. ఈ సారి గెలిస్తే తమ పరువు దక్కుతుందని భావించింది. ఇక వరుస ఎన్నికల్లో గెలిచి జోరు మీదున్న వైసీపీ.. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి.. ప్రతిపక్షాలు లేవని తేల్చి చెప్పాలనుకుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహించాయి. కరోనాను సైతం లెక్క చేయకుండా ఇంటింటి ప్రచారాలు నిర్వహించాయి. కాకపోతే ఇక్కడ కొన్ని ట్విస్టులు జరిగాయి. ప్రతిపక్షాల్లోని అధినేతలందరూ ప్రచారం చేసినా.. జగన్ మాత్రం చివరి నిముషంలో వెనక్కు తగ్గారు. కొవిడ్ కారణంగా సభ పెట్టట్లేదంటూ ప్రకటన చేశారు. దీంతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని అన్ని పార్టీలు మొత్తుకున్నాయి. అయితే చివరికి పోలింగ్ రోజు మాత్రం పెద్ద రగడే జరిగిందని చెప్పాలి. అధికార పార్టీ వాళ్లు బస్సుల్లో దొంగ ఓట్లు వేసేవారిని తీసుకొచ్చి ఓటేయించారంటూ ఆరోపించాయి ప్రతిపక్షాలు. మంత్రులు, ఎమ్మెల్యేలు కోడ్ ను ఉల్లంఘించి.. పోలింగ్ రోజు కూడా తిరుపతిలోనే ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అలాగే అధికారులు, వార్డు వలంటీర్లు ఓటర్లను బెదిరించారని బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి రత్నప్రభ ఆరోపించారు. అక్కడితో ఆగకుండా ఎన్నికల ఫలితాలు ఆపేయాలని, రీ పోలింగ్ జరపాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీరిక తోడు టీడీపీ అభ్యర్థి పనబాక లక్ష్మి కూడా పోలింగ్ పై విచారణ జరపాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఫలితాలను ప్రకటించకుండా.. ఎన్నికల సంఘంకు నోటీసులు ఇవ్వాలంటూ కోరింది. దీంతో ఈ రెండు పిటిషన్లను కలిపి విచారిస్తోంది కోర్టు. అయితే దీనిపై స్పష్టమైన ఆదేశాలేవీ కోర్టు ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీనికి ఇంకా టైమ్ ఉండటంతో మళ్లీ వాయిదా వేసే అవకాశాలే ఉన్నాయి.

# కాంగ్రెస్ దిద్దుబాటు చర్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29, :కాంగ్రెస్ పార్టీ ఇన్నాళ్లకు మేలుకుంది. తాను చేసిన తప్పులను సరిదిద్దుకుంటోంది. దేశంలో అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన ఓటు బ్యాంకు ఉండేది. ఇందిర పుణ్యమా అని దక్కిన ఓటు బ్యాంకు క్రమంగా చేజారిపోతూ వస్తుంది. అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి విడిపోయి బలమైన నేతలు ప్రాంతీయ పార్టీలు పెట్టడమూ ఇందుకు ఒక కారణంగా చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వం నిర్లక్ష్యం కారణంగానే అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ బలహీనమయిపోయింది. పార్టీలో ఉన్న బలమైన నాయకత్వాన్ని గుర్తించకపోవడం, భజన బ్యాచ్ ను చేరదీయడం, ముఖ్యమంత్రి ఎవరో ఢిల్లీలో నిర్ణయించడం వంటి కారణాలు ఆ పార్టీని బాగా దెబ్బతీశాయనే చెప్పాలి. శరద్ పవర్ నుంచి ఏపీలో వైఎస్ జగన్ వరకూ కాంగ్రెస్ ను వీడిపోయి సొంత పార్టీలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు కోల్పోవాల్సి వచ్చింది. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీలపైనే ఆధారపడాల్సి వచ్చింది. కాంగ్రెస్ రాష్ట్రాల్లో బలహీనం కావడంతో బీజేపీకి వరంగా మారింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బీజేపీ వ్యూహాలను మార్చుకుంది. కాంగ్రెస్ మాత్రం పాత పద్ధతిలోనే వెళుతుంది. బీజేపీకి బలమైన మీడియా ఉండటంతో పబ్లిసిటీ కొరత లేదు. కాంగ్రెస్ పదేళ్ల పాటు పాలించినా, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అనేక సంస్కరణలు జరిగినా అవినీతి మాత్రమే హైలెట్ అయింది. సోషల్ మీడియాలో సయితం కాంగ్రెస్ వీక్ గానే ఉంది. ఈ కారణాలతోనే కాంగ్రెస్ క్రమంగా కనుమరుగవుతూ వస్తోంది. అయితే ఈలోపాన్ని గుర్తించిన అధినాయకత్వం తమకు కూడా డిజిటల్ ప్లాట్ ఫారం ఉండాలని గుర్తించింది. పార్టీ కోసం ఐ.ఎన్.సి టీవీని ప్రారంభించబోతుంది. ఈ ఛానల్ ద్వారా తమ పార్టీ సిద్ధాంతాలను, తాము చేసిన అభివృద్ధి పనులను వివరించనున్నారు. తొలుత ఇంగ్లీష, హిందీ భాషల్లో వస్తున్న ఈ ఛానల్ క్రమంగా అన్ని భాషల్లో విస్తరించాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ తీసుకుంది. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ తాను వెనకబడి పోవడానికి గత కారణాలను గుర్తించి దిద్దుబాటు యత్నాలను ప్రారంభించింది

## సోషల్ ఇంజనీరింగ్ పైనే మమత దృష్టి




బెంగాల్, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలు పూర్తి కావచ్చాయి. మరో దశ పోలింగ్ మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో గెలుపోటములపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతున్నాయి. అయితే సామాజికవర్గాల పరంగా రెండు పార్టీలు దృష్టి పెట్టి ఓట్ల వేటలో పడ్డాయి. ఆ సామాజికవర్గాలపై వరాల జల్లు కురిపించడమే కాకుండా వారికే సీట్లు కేటాయించడంతో గెలుపోటములపై సందిగ్ధత నె?లకొంది. మొత్తం 294 అసెంబ్లీ నియోజకవర్గాలున్న పశ్చిమ బెంగాల్ లో సామాజికవర్గాల పరంగానే ఈసారి గెలుపోటములుంటాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇక్కడ ముస్లిం సామాజికవర్గం బలంగా ఉంది. దాదాపు 28 శాతం ముస్లిం ఓటర్లున్నారు. వీరిని ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీలూ కసరత్తు చేశాయి. మొన్నటి వరకూ ముస్లిం సామాజికవర్గం మమత బెనర్జీకి అండగా ఉండేది. అయితే ఈసారి ఆ ఓట్లలో చీలిక వచ్చే అవకాశముందమని మమతబెనర్జీ గుర్తించారు. దీనికి కారణం పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెస్, లెఫ్ట్, ఐఎస్ఎఫ్ కూటమి పోటీ చేయడమే. ముస్లిం ఓటర్లు ఈసారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశాలున్నాయంటున్నారు దీంతో మమత బెనర్జీ దళిత ఓటు బ్యాంకు పై దృష్టి పెట్టారు. దాదాపు 24 శాతం ఉన్న ఈ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మమత బెనర్జీ సర్వశక్తులూ ఒడ్డారు. వీరి ప్రభావం దాదాపు 110 సీట్లలో ప్రభావం చూపే అవకాశాలున్నాయంటున్నారు. అందుకే పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ 79 నియోజకవర్గాల్లో ఎస్సీలను బరిలోకి దింపింది. ఆరు నియోజకవర్గాలను ఎస్టీ లకు కేటాయించింది. 2019 ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపడంతో 18 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోగలిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఆ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకునేందుకు మమత బెనర్జీ ప్రయత్నం చేశారు. బీజేపీ కూడా ఆ ఓటు బ్యాంకుపైనే కన్నేయడంతో వీరు ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు.

## కామ్ గా మారిపోయిన కమ్మ సామాజికవర్గం

విజయవాడ, ఏప్రిల్ 29, :ఏపీ రాజకీయాల్లో కమ్మ సామాజిక వర్గం పాత్ర చాలానే ఉంది. ఆ మాటకు వస్తే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు నుంచే అనేక రంగాల్లో ముందున్న ఈ వర్గం ఆ తర్వాత రాజకీయంగా కూడా తెలుగు నేలపై అన్ని ప్రాంతాలకు విస్తరించింది. పైగా విదేశాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం ఏపీలో పెట్టుబడులు పెట్టడంలోను, ఇక్కడి రాజకీయాలను శాసించడంలోను కూడా ముందుంది. చంద్రబాబు హయాంలో రాజధాని అమరావతికి జైకొట్టిన ఎన్నారైలు.. ఇక్కడ పెట్టుబడులు కూడా పెట్టారు. అదే సమయంలో అమరావతి ఉద్యమం నేపథ్యంలో వారు సైతం.. ప్రధాన పాత్ర పోషించారు. రాజధానిగా అమరావతే ఉండాలంటూ.. వారు కోరుకున్నారు. ఇక్కడి రైతులకు సైతం అండగా ఉన్నారు. ఇక, ఆరేడు మాసాలుగా పూర్తిగా కమ్మ సామాజిక వర్గం సైలెంట్ అయింది. ముఖ్యంగా ఎన్నారై లుగా ఉన్న కమ్మ వర్గం ఇప్పుడు ఎక్కడా ఏపీ గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనికి కారణం ఏంటి? ఎందుకు? అంటే.. తాము కనుక వేలు పెడితే.. జగన్ ప్రభుత్వం మరింతగా కమ్మలపై దాడి చేస్తుందని.. వారిని రాజకీయంగా కూడా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుందని.. సో.. ఇప్పుడు సైలెంట్ అయిపోయి.. వచ్చే ఎన్నికల నాటికి దూకుడుగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. అదే సమయంలో చంద్రబాబు హయాం మళ్లీ వస్తేనే తప్ప.. రాష్ట్రం అభివృద్ధి అయ్యే పరిస్థితి లేదనే విషయాన్ని బలంగా తీసుకువెళ్లాలంటే.. ఇప్పుడు కొన్నాళ్లు సైలెంట్ అవ్వాల్సిన అవసరం ఉందని వారు భావిస్తున్నట్టు సమాచారం. గతంలో చంద్రబాబు పాలనను తీసుకుంటే.. ఏపీలోకానీ, ఉమ్మడి రాష్ట్రంలో కానీ.. ఎన్నారై లకు చెందిన కమ్మ వర్గం వారి పెట్టుబడులు, వ్యాపారాలు ఎక్కువ. రాష్ట్ర అభివృద్ధిలో వారిదే కీలక పాత్ర అనే విధంగా ఉంది. కానీ, ఇప్పుడు వారు పట్టించుకోవడం లేదు. ఎక్కడా పెట్టుబడులు పెట్టడం లేదు. పైగా.. స్వచ్ఛంద సేవలు కూడా చేయడం లేదు. ఇలా దూరంగా ఉండడం వల్ల.. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడడం ఖాయమని.. తద్వారా. ఎన్నికల నాటికి దీనిని చూపించేందుకు అవకాశం ఉంటుందని కమ్మ సామాజికవర్గం భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక, ఎన్నికల సమయానికి.. మళ్లీ.. 2014లో అనుసరించిన సోషల్ మీడియా ప్రచార వ్యూహాన్ని అమలు చేయడం ద్వారా.. తిరిగి చంద్రబాబును గద్దెనెక్కించేందుకు అవకాశం ఉంటుందని కమ్మలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఎన్నికల్లోనూ టీడీపీ అనుబంధ ఎన్నారై సంఘాలు కూడా ఇదే ఫార్ములాను పాటిస్తున్నాయి. చంద్రబాబు అనుకూల వర్గాలు .. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో బాబును తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు ప్రచారం సాగుతుండడం గమనార్హం. ఈ క్రమంలోనే ఎన్నారైలు.. దూరంగా ఉన్నారని.. ప్రచారం జరుగుతుండడం గమనార్హం. ఇక్కడ మరో చిత్రమైన విషయం ఏంటంటే.. చంద్రబాబు ఎప్పుడూ.. ఎన్నారైల గురించి మాట్లాడేవారు. కానీ, ఇప్పుడు వారి గురించి ఆయన కూడా సైలెంట్‌గా ఉన్నారు. దీనిని బట్టి.. ఈ సైలెంట్ వెనుక వ్యూహం ఉందని అంటున్నారు పరిశీలకులు.

# తిరుపతితో సీన్ మారుతుందా..?




తిరుపతి, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి:తిరుపతి లోక్ సభ ఉప ఎన్నిక ఫలితాల మీద అందరి చూపూ ఉంది. చంద్రబాబు గురించి ఒక్క మాటలో చెప్పాలంటే అక్కడ చమడోడ్చారు అనే అనాలి. ఈ వయసులో కరోనా సెకండ్ వేవ్ గట్టిగా ఉన్నా కూడా కసిగా చంద్రబాబు తిరుపతిలో కలియతిరిగారు. ఒక ఉప ఎన్నిక కోసం ఇంత విపరీతంగా ప్రచారం చేసిన అధినాయకుడు బాబు తప్ప ఎవరూ ఉండరన్నది మాత్రం నిజం. ఆయనతో పోలిస్తే వయసులో చిన్నవాడు అయిన పవన్ ఒక మీటింగుతో సరిపెడితే జగన్ అసలు ప్రచారానికే పోలేదు. దీన్ని బట్టి చంద్రబాబు రాజకీయ ఆకాంక్షల తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవాల్సిందే. చంద్రబాబు తిరుపతి ఎన్నికల కోసం బాగా కష్టపడ్డారు. ఒక వ్యూహం ప్రకారం దూసుకుపోయారు. పార్టీని మొత్తం తిరుపతికి షిఫ్ట్ చేశారు. తాను సైతం రాత్రీ పగలు తేడా లేకుండా తిరుపతిని చుట్టేశారు. జనాలకు వైసీపీ మీద మోజు ఉండవచ్చు, సంక్షేమ పథకాలు వారిని అటు వైపుగా లాగేయవచ్చు కానీ చంద్రబాబు ఈ వయసులో పడిన కష్టానికి ఆయన తాపత్రయానికి ఏ మాత్రం టర్న్ అయినా చంద్రబాబు చిందించిన చమట చుక్కలకు భారీ ఫలితం దక్కినట్లే. బాబు కోరుకుంటున్నది నెరవేరితే మళ్లీ ఆయన బలంగా పుంజుకున్నట్లే. తిరుపతిలో చంద్రబాబు గెలిచేస్తాను అని బరిలోకి దిగలేదు. గత ఎన్నికల్లో టీడీపీకి అయిదు లక్షల ఓట్లు వచ్చాయి. ఇపుడు వాటిని వీలు అయితే మరో లక్ష పెంచుకోవాలి అది తొలి టార్గెట్. ఇక వైసీపీకి వచ్చిన రెండు లక్షల పై చిలుకు మెజారిటీ నుంచి లక్ష ఓట్లు అయినా కత్తెర వేయాలి. మరో వైపు మూడవ ఆల్టరేషన్ అంటూ దూసుకొచ్చిన బీజేపీ జనసేన కనీసంగా పుంజుకోకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయాలి. ఇదే చంద్రబాబు పట్టుదల. దానికోసమే ఆయన గట్టిగా పనిచేశారు. పార్టీని కూడా పరుగులు పెట్టించారు. చంద్రబాబు అనుకుంటున్నట్లుగా తిరుపతి ఉప ఎన్నికల్లో వైసీపీ మెజారిటీ బాగా తగ్గితే మాత్రం అది టీడీపీ నైతిక విజయమే అవుతుంది. చంద్రబాబు గట్టిగా ఊపిరి పీల్చుకోవడమే కాదు, మళ్ళీ గాలి పోయిన సైకిల్ కి పంక్చర్ వేసి మరీ పరుగులు పెట్టిస్తారు. అదే సమయంలో తన అయిదు లక్షల ఓట్ల కంటే అదనంగా మరిన్ని ఓట్లు తెచ్చుకుంటే ఇక చంద్రబాబుని పట్టడం కష్టమే అవుతుంది అంటున్నారు. బీజేపీ ఈ ఎన్నికల్లో లక్ష ఓట్ల పై చిలుకు తెచ్చుకోవాలని ఆశపడుతోంది. కానీ ఏ యాభై వేల వద్దనో ఆ పార్టీ కూలబడితే ఇక బాబు గాలిలోనే తేలుతారు అంటున్నారు. అపుడు బీజేపీ ఆశలన్నీ గల్లంతు కావడమే కాదు ఏపీ రాజకీయాల్లో మరోమారు పొత్తుకు చంద్రబాబునే ఆశ్రయించాల్సి ఉంటుంది. మొత్తానికి తిరుపతి ఉప ఎన్నికల్లో ఇదే జరగాలని టీడీపీ గట్టిగా కోరుకుంటోంది. ఆ విధంగానే మాస్టర్ ప్లాన్ వేసుకుని మరీ బాబు బరిలోకి దిగారు. తిరుపతి ఫలితాలు ఏపీలో రాజకీయాన్నే మారుస్తాయా లేదా అన్నది చూడాలి.

# 'యే సాల కప్ నందే' అంటున్న స్టార్ హీరోయిన్..!



సౌత్ యంగ్ హీరోయిన్ రష్మిక మందన.. ఇప్పుడు చేతినిండా భారీ సినిమాలతో బిజీగా ఉంది. ఇటు తెలుగుతో పాటు అటు తమిళ హిందీ సినిమాలలో అమ్మడు నాన్ స్టాప్ సినిమాలు చేస్తోంది. ఈ ఏడాది సుల్తాన్ సినిమాతో తమిళంలో అరంగేట్రం చేసిన రష్మిక త్వరలోనే 'మిషన్ మజ్ను' అనే హిందీ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. అలాగే టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సరసన పుష్ప సినిమాలో నటిస్తూ ఈ ఏడాది పాన్ ఇండియా స్థాయిలో అమ్మడు సినీప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. అంటే మొత్తానికి రష్మిక ఈ ఏడాది పాన్ ఇండియా వైడ్ ప్రేక్షకులను పలకరించనుంది. ఇప్పటికే హిందీలో రెండు సినిమాలు లైన్ లో పెట్టింది. ఇదిలా ఉండగా.. అమ్మడికి సోషల్ మీడియాలో విపరీతంగా ఫాలోయింగ్ కలిగి ఉందనే సంగతి తెలిసిందే. అందుకే అప్పుడప్పుడు అభిమానులతో సోషల్ మీడియా వేదికగా ముచ్చటిస్తుంది. అంటే నిజానికి రష్మిక లైవ్ లోకి అరుదుగా వస్తుంది. కానీ ఇప్పుడు కరోనా కారణంగా షూటింగ్స్ ఆగిపోయి ఖాళీగా ఉండటంతో ఈ విధంగా అభిమానులను పలకరిస్తుంది. తాజాగా లైవ్ లో అమ్మడు పలు ఇంటరెస్టింగ్ విషయాలు బయటపెట్టింది. అందులో భాగంగానే తన ఫేవరేట్ ఐపీఎల్ టీమ్(యే సాల కప్ నందే) అంటూ విరాట్ కోహ్లీ సారథ్యం వహిస్తున్న బెంగుళూరు ఛాలెంజర్స్ అని చెప్పేసింది. ఈ మాట చెప్పగానే ఆర్సిబి ఫ్యాన్స్ రష్మిక మా పార్టీనే అంటూ మురిసిపోతున్నారు. అలాగే విజయ్ దేవరకొండతో మరో సినిమా ఎప్పుడంటే.. సరైన స్క్రిప్ట్ దొరికితే ఖచ్చితంగా చేస్తానని చెప్పుకొచ్చింది అమ్మడు. ప్రస్తుతం రష్మిక వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బుల్లి తెరపైనా ఉప్పెనే..ఓటీటిలోనే తేడా




కొన్ని సినిమాలు మాత్రమే అటు థియోటర్ లోనూ ఇటు ఓటీటి బుల్లి తెరపైనా దుమ్ము రేపుతూంటాయి. అలాంటి సినిమాల లిస్ట్ లో చేరింది ఉప్పెన. తమ సినిమాపై నమ్మకంతో లాక్ డౌన్ టైమ్ లో ఎన్ని ఓటీటీ ఆఫర్స్ వచ్చినా కాదనుకుని తొమ్మిదినెలల పాటు వాయిదా వేసి.. థియేటర్స్ లో రిలీజైంది ఈ సినిమా. టైమ్ బాగుంది 100 పర్సెంట్ ఆక్యుపెన్సీ దొరికింది. దాంతో ఆ టైమ్ లో రిలీజ్ చేసి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు నిర్మాతలు. అయితే ఓటీటిలో మాత్రం ఆ స్దాయి క్రేజ్ మాత్రం రాలేదు. దాంతో బుల్లితెరపై ఈ సినిమా పరిస్దితి ఎలా ఉంటుందో అనుకున్నారు. కానీ ఇప్పుడు బుల్లితెర మీద కూడా సూపర్ హిట్ టీఆర్పీ తెచ్చుకుంది. ఉప్పెన బుల్లితెర మీద స్టార్ మా లో ఏప్రిల్18 ఆదివారం సాయంత్రం ప్రసారం చేసారు. జెమిని ఛానల్ లో విజయ్ – విజయ్ సేతుపతిల మాస్టర్ సినిమా కి పోటీగా. అయితే విజయ్ మాస్టర్ కి కేవలం 4.5 టీఆర్పీ జెమిని ఛానల్ కి రాగా.. ఉప్పెన ప్రసారం అయిన స్టార్ మా కి 18.5 టీఆర్పీ రావడం నిజంగా గొప్ప విషయంగానే చెప్పాలి. థియేటర్స్ లోనే కాదు.. బుల్లితెర మీద కుడా ఉప్పొంగిన ఉప్పెన గా ఉప్పెన సినిమా భారీ టీఆర్పీ తో రికార్డు సృష్టించిందంటున్నారు. బుచ్చిబాబు సన దర్శకత్వం లో వచ్చిన ఈ సినిమా ను సుకుమార్ రైటింగ్స్ మరియు మైత్రి మూవీ మేకర్స్ సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం లో ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం ఇంత విజయం సాధించడానికి సంగీతం కూడా ముఖ్య భూమిక పోషించింది అని చెప్పాలి.

ఈ చిత్రానికి సంగీతం దేవిశ్రీప్రసాద్ అందించారు. థియేటర్స్ లో 100 కోట్లు కొల్లగొట్టి బ్లాక్ బస్టర్ హిట్ ని నిర్మాతలకి కట్టబెట్టిన ఉప్పెన మూవీ బుల్లితెర మీద స్టార్ మా కి అదిరిపోయే టీఆర్పీ తెచ్చిపెట్టిందని గర్వంగా చెప్పుకుంటున్నారు.

# అనిశ్చితిలో నెగ్గుకొస్తేనే నీవేంటో తెలుస్తుంది!



ఈ ఖగోళం ఇలాంటి అనిశ్చితిలో ఉన్నప్పుడు నువ్వేంటో నిరూపిస్తేనే నీ సత్తా ఎంతో తేల్తుందని అంటున్నారు ఇలియానా. ఒక రకంగా ప్రస్తుత మహమ్మారీ క్రైసిస్ గురించి నిర్లిప్తంగా ప్రస్థావిస్తున్నట్టే ఉంది తన వైఖరి. అసలు నేటి ఈ సన్నివేశంలో భూగోళంపై ఏం జరుగుతోందో అర్థం కాని గందరగోళం కనిపిస్తోంది. నిజానికి తాను కెరీర్ ని కూడా ఇలాంటి అనిశ్చితిలోనే ఈదానని తెలిపారు ఇలియానా. అనిశ్చిత గోళం నన్ను బాగు చేసేందుకు ఉపయోగపడిందని ఇలియానా తెలిపారు. అసలు ఏదైనా పాత్రను ఎంచుకుంటే దానిని ఎలా చేయాలి? అన్నదే తొలిగా ఆలోచిస్తానని ఆ తర్వాత ఔట్ పుట్ దానంతట అదే వస్తుందని కూడా ఇలియానా అన్నారు. నేను చేసిన వాటిలో చాలా చిత్రాలలో నేను దీన్ని ఎలా చేస్తానో నన్ను నేనే నిరంతరం ప్రశ్నిస్తాను. అదే నన్ను ముందుకు నడిపిస్తుంది. ఎందుకంటే నేను పూర్తిగా కాకి నమ్మకంలా గుడ్డిగా ఏదైనా చిత్రంలోకి అడుగుపెడితే నేను నిజంగా న్యాయం చేయలేను ఒక విధంగా అని అన్నారు. ఇటీవలే ఇలియానా నటించిన ది బిగ్ బుల్ ఓటీటీలో రిలీజై ఆదరణ దక్కించుకుంది. నేను అనిశ్చితిని ఇష్టపడతాను. నేను దీన్ని ఎలా చేయబోతున్నానో నిజంగా తెలియదు. అనిశ్చితమైన ఒక గోళంలోకి రావడం నాకు చాలా ఇష్టం. ఇది నిజంగా వింతగా అనిపిస్తుంది. కానీ ఇది మంచి పని చేయడానికి .. కష్టపడి పనిచేయడానికి నన్ను సిద్ధం చేస్తుంది అని తెలిపారు. తదుపరి ఇలియానా రణదీప్ హుడా సరసన ఓ చిత్రంలో నటిస్తున్నారు.

# యూత్ స్టార్ తో 'యాత్ర' డైరెక్టర్..?



'పాఠశాల' సినిమాతో డైరెక్టర్ గా మారిన ప్రొడ్యూసర్ మహి వి.రాఘవ్.. 'ఆనందో బ్రహ్మ' అనే హారర్ కామెడీని తెరకెక్కించి మంచి సక్సెస్ అందుకున్నాడు. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితంలోని పాదయాత్ర ఘట్టాన్ని ఆధారంగా చేసుకుని 'యాత్ర' అనే సినిమా రూపొందించి ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఈ సినిమా వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మహి తదుపరి సినిమాపై ఇంతవరకు క్లారిటీ రాలేదు. ఈ నేపథ్యంలో మహి నుంచి మరో క్రేజ్ ప్రాజెక్ట్ రాబోతుందని.. ఆల్మోస్ట్ కథ కూడా రెడీ అయిందని ఇండస్ట్రీలమ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహి వి.రాఘవ్ ఇద్దరు స్టార్ హీరోలతో ఓ మల్టీస్టారర్ మాదిరి సినిమాని చేయడానికి కథ సిద్ధం చేసుకున్నాడట. డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఉండే ఈ కథ పోలీసులైన ఇద్దరు అన్నదమ్ముల చుట్టూ తిరుగుతుందట. దీని కోసం ఇప్పటికే యూత్ స్టార్ నితిన్ ని కలిసి స్టోరీ కూడా నెరేట్ చేశాడని తెలుస్తోంది. అంటే నితిన్ ఈ ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇందులో పోలీసాఫీసర్ గా కనిపిస్తాడన్నమాట. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాపై నితిన్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదట. ప్రస్తుతం చేస్తున్న 'మ్యాస్ట్రో' కంప్లీట్ అయిన తర్వాత 'పవర్ పేట' సినిమా సెట్స్ పైకి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ నితిన్ సైడ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తే ఈ క్రమంలోనే మహి రాఘవ ప్రాజెక్ట్ ఉండే అవకాశం ఉంది. ఇందులో హీరోలుగా ఎవరు నటిస్తారనేది పక్కన పెడితే మహి వి.రాఘవ ఈ ప్రాజెక్ట్ ని బై లింగ్వల్ గా ప్లాన్ చేస్తున్నాడట. ఇటు తెలుగులో అటు మళయాలంలో ఓకేసారి ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని టాక్. మరి ఈ మధ్య డిఫరెంట్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకుంటూ వస్తున్న నితిన్.. కొత్త కాన్సెప్ట్ తో వచ్చిన 'యాత్ర' దర్శకుడికి ఓకే చెప్తాడేమో చూడాలి. ఇకపోతే మహి రాఘవ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పబ్లిసిటీ విషయంలో క్రియేటివ్ ఇన్ పుట్స్ అందించే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# హ్యార్లీ డేవిడ్ సన్ బైక్ పై మమతా మోహన్ దాస్ డేర్ డెవిల్ రైడ్



టాలీవుడ్ లో ఎన్టీఆర్– నాగార్జున సహా పలువురు అగ్ర హీరోల చిత్రాల్లో నటించిన మమతా మోహన్ దాస్ ఇటీవల ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైన సంగతి తెలిసిందే. గాయనిగానూ మమతా ట్యాలెంట్ తెలుగు వారికి పరిచయం చేయాల్సిన అవసరంలేదు. పలు చార్ట్ బస్టర్ సాంగ్స్ ని మమతా మోహన్ దాస్ ఆలపించారు. కథానాయికగా కెరీర్ పీక్స్ లో ఉండగానే ఈ భామకు బ్రెస్ట్ క్యాన్సర్ రావడంతో ఆ తర్వాత కీమో థెరపీ చికిత్సతో కోలుకున్నారు. కొంత బ్రేక్ తర్వాత సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చినా టాలీవుడ్ లో ఆశించినన్ని మంచి అవకాశాలు దక్కలేదు. కారణం ఏదైనా ప్రస్తుతం మమత తెలుగు చిత్రసీమకు దూరంగా ఉన్నారు. కానీ తన మాతృభాష మలయాళంలో ఏకంగా అరడజను సినిమాలు చేస్తూ బిజీగా ఉండడం ఆశ్చరయపరుస్తోంది. 2020–21 సీజన్ లో మమతా మోహన్ దాస్ డైరీ లో కాల్షీట్ అన్నదే లేదంటే అర్థం చేసుకోవాలి. ఫోరెన్సిక్.. లాల్ బాగ్–రామసేతు– బిలాల్ – మ్యావ్– భ్రమరం–ఎనిమీ–జూతన్–అపోస్థలన్ అనే మలయాళ చిత్రాల్లో నటిస్తున్న మమతా ఊమై అనే తమిళ చిత్రంలోనూ కథానాయికగా నటిస్తోంది. తాజాగా మమతా మోహన్ దాస్ విదేశాల్లో విలాసవంతమైన నగరంలో మోటార్ రైడింగ్ చేస్తూ ప్రత్యక్షమైంది. హ్యార్లీ డేవిడ్ సన్ బైక్ పై అలా రయ్ రయ్ మంటూ దూసుకుపోతున్న మమతా మోహన్ దాస్ ఎంతో స్టైలిష్ గా పోష్ లుక్ తో కనిపించారు. క్రైసిస్ కాలంలో షూటింగుల్లేక ఇలా బైక్ రైడ్ బిజీలో ఉన్నాను! అంటూ చెప్పుకొచ్చింది మమతా మోహన్ దాస్. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది.

## నిర్మాతగా మారనున్న స్టార్ హీరో..!

బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్ ఎంతటి ప్రతిభ కలిగిన నటుడో అందరికి తెలిసిందే. అందుకే దేశవ్యాప్తంగా ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకు న్నాడు. ఇటీవలి కాలంలో షాహిద్ ఎక్కువగా రిస్క్ తీసుకోకుండా సౌత్ ఇండస్ట్రీలో సూపర్ హిట్ అయినటువంటి సినిమాలనే హిందీలో రీమేక్ చేస్తున్నాడు. అర్జున్ రెడ్డి సినిమాను 'కబీర్ సింగ్' పేరుతో రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ అందుకున్న షాహిద్.. ప్రస్తుతం టాలీవుడ్ జెర్సీ మూవీని రీమేక్ చేస్తున్నాడు. ఈ సినిమా ఇటీవలే నేషనల్ అవార్డులు అందుకుంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం జెర్సీతో పాటు షాహిద్ చేతిలో చాలా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జెర్సీ తర్వాత షాహిద్ డైరెక్టర్స్ రాజ్ డీకే లతో ఓ సినిమాతో పాటు శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో యోధా మూవీ చేయాల్సి ఉండేది. కానీ ఎందుకో ఆ సినిమా నుండి తప్పుకున్నాడు షాహిద్. అలాగే ప్రస్తుతం చర్చల దశలో కొన్ని సినిమాలున్నాయి. వాటిలో ఒకటి 'ఆకాశం నీ హద్దురా'. రామ్ మాధవనితో ఒకటి అలాగే రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా దర్శకత్వంలో కర్ణ. వీటితో పాటు షాహిద్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ నెట్ ఫ్లిక్స్ ఓటిటిలతో భారీ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు టాక్. తాజా సమాచారం ప్రకారం.. షాహిద్ నెట్ ఫ్లిక్స్ వారితో ఓ పౌరాణిక చిత్రం డీల్ ఓకే చేసుకున్నాడట. ఈ ప్రాజెక్ట్ కోసం షాహిద్ కు నెట్ ఫ్లిక్స్ 70–80కోట్లు తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా ఓ మైథాలజీ నేపథ్యంలో తెరకెక్కనుంది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ చేస్తూనే మరోవైపు నిర్మాణంలో కూడా భాగస్వామ్యం కాబోతున్నాడు. ఎప్పటినుండో ప్రొడక్షన్ ప్రారంభించాలని అనుకుంటున్న షాహిద్ నెట్ ఫ్లిక్స్ పుణ్యమా అని నిర్మాత కానున్నాడు. అయితే ఇదే గనక నిజమైతే షాహిద్ కెరీర్ లో సెకండ్ మైథాలజీ మూవీ కాబోతుంది. చూడాలి మరి షాహిద్ నిర్మాతగా సక్సెస్ అవుతాడేమో!

# బాలయ్య సరికొత్త రికార్డ్..

# చరిత్ర తిరగరాసిన 'అఖండ' టీజర్..!




నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ''అఖండ''. ఉగాది ఉగాది కానుకగా టైటిల్ రోర్ పేరుతో ఈ యాక్షన్ ఎంటర్టైనర్ టీజర్ ని విడుదల చేశారు. ఏప్రిల్ 13న యూట్యూబ్ లో అప్లోడ్ చేయబడిన ఈ టీజర్ రికార్డు స్థాయి వ్యూస్ రాబడుతూ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రోజుకో రికార్డ్ బ్రేక్ చేస్తూ దూసుకుపోతున్న బాలయ్య టీజర్.. తాజాగా 50 మిలియన్ల వ్యూస్ మార్క్ ని క్రాస్ చేసింది. కేవలం 17 రోజుల్లోనే ఈ ఫీట్ సాధించి.. అత్యంత తక్కువ సమయంలో 50 మిలియన్ వ్యూస్ దక్కించుకున్న తెలుగు టీజర్ గా 'అఖండ' సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. బాలయ్య 'అఖండ' టీజర్ ముందు సీనియర్ స్టార్ హీరోలు జూనియర్ హీరోల రికార్డులన్నీ తుడిచిపెట్టుకొని పోయాయి. 'బాహుబలి' 'ఆర్.ఆర్.ఆర్' 'సాహో' లాంటి భారీ చిత్రాల రికార్డులను ఈ టీజర్ అలవోకగా క్రాస్ చేయడం విశేషం. 'రామరాజు ఫర్ భీమ్' వీడియో 50 మిలియన్ల వ్యూస్ ను చేరుకునేందుకు 6 నెలల సమయం పట్టింది. ఇక అల్లు అర్జున్ 'పుష్ప' టీజర్ 20 రోజుల్లో 50%వీ% వ్యూస్ రాబట్టి తక్కువ టైంలో ఈ ఘనత సాధించిన తెలుగు టీజర్ గా నిలిచింది. కానీ 'అఖండ' టీజర్ కేవలం 17 రోజుల్లోనే ఈ ఫీట్ ని సాధించి 'పుష్ప' రికార్డ్ ని బ్రేక్ చేసింది. బాలయ్య సరికొత్త గెటప్.. ఆయన చెప్పిన డైలాగులు.. బోయపాటి మార్క్ యాక్షన్.. థమన్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ ఈ టీజర్ కు ఊహించని రీతిలో స్పందన లభించడానికి కారణమయ్యాయి. బోయపాటి – బాలయ్య కాంబో వస్తున్న ఈ సినిమాపై ఏ స్థాయిలో అంచనాలు ఉన్నాయనేది ఈ టీజర్ రికార్డులు తెలియజేస్తున్నాయి. టాలీవుడ్ లో 'అఖండ' టీజర్ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడంతో నందమూరి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. కాగా బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్ విలన్ గా.. ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Jaibheem
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
www.ambedkarrajaneethi.com
ఆధ్వర్యంలో ,
బుద్ధ జయంతి రోజున
"జీవిత సాఫల్య పురస్కారాలు "
ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.
ఈ అవార్డును 65 సంవత్సరాల పైబడి, ప్రజలతో మమేకమై
బహుజన సమస్యల మీద పోరాడిన అభ్యుదయవాదులు,
కాపు, బలిజ ,బీసీలు, ఎస్సీలు ఎస్టీలు ,ముస్లిమ్స్,క్రిస్టియన్స్
Bhuddhists వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు ఇవ్వటానికి
నిర్ణయించి,ఈ దిగువ తెలిపిన వారిని కమిటీగా
నియమించడం జరిగింది.

నిశాంత్ బహుజన
CWC,& Cine Director
73963229862

నేరెళ్ల కోటేశ్వరరావు బహుజన
CWC & Director
SnehaTV and AmbedkarTV
94400538583

ఆరేపల్లి రాజేంద్ర బహుజన
CWC, and Director Co-ordination
AmbedkarTV
9440918371

మీకు తెలిసిన ఆయా వర్గాల్లోని అర్హులైన వారి వివరాలు
కమిటీకి 7-5 -21 తారీకు లోపు పంపించవలసినదిగా కోరుచున్నాను

కటికల శివ భాగ్య రావు బహుజన
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

జై పూలే జై భీమ్ జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com